సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




గురువారం14, నవంబర్ 2024 8 పేజీలు

# తలసేమియా నుంచి కోలుకొని పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

- సమాజంలో మన వంతు 10 మందికి సహాయం అందించాలి
- తలసేమియా చిన్నారులను కలిసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో



# కార్యదీక్షలో ఓ.. లెజెండ్

## స్త్రీ శిశు సంక్షేమశాఖాధికారి స్వర్ణలత లెనినా

- నిబద్ధతకు నిలువుటద్దం
- క్రమశిక్షణకు మారుపేరు
- అంగన్వాడీల రూపురేఖలు మారుస్తున్న ప్రాజెక్ట్ అధికారి

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** నిబద్ధతకు నిలువుటద్దం పనిలో అంకితభావం.. క్రమశిక్షణకు మారుపేరు... సాధించాలన్న సంకల్పం ఇవన్నీ ఈ అధికారికి తెచ్చిపెట్టుకున్న ఆభరణలే... చేపట్టిన బాధ్యతలను నిస్పక్షపాతంగా నిర్వర్తిస్తూ కొందరు నొచ్చుకున్న మరికొందరు మెచ్చుకున్న అనుకున్న పనిని సాధించేందుకు కార్యసాధన దిశగా నడిపించడమే ఆమె నైజం... సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమశాఖాధికారిగా విధి నిర్వహణలో ఓ... లెజెండ్ అధికారిగా స్వర్ణలత లెనినా అని చెప్పవచ్చు. జిల్లాలో ఆమె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అంగన్‌వాడీల పనితీరును మెరుగు పరిచేందుకు అలుపెరగని కార్యదక్షురాలిగా అడుగు ముందుకు వేస్తూ జాతీయ స్థాయిలో ఎన్నో ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఘనత ఆమెకే దక్కింది.

8వ పేజీలో...

# అయ్యా సార్లు జర మమ్మల్ని పట్టించుకోరు..



## అస్తవ్యస్తంగా మారిన సత్తుపల్లి మెయిన్ రోడ్డు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** తెలంగాణ అభివృద్ధి అంటేనే మొట్ట మొదటగా గుర్తుకు వచ్చేది రోడ్డు , రవాణ. రవాణా సౌకర్యానికి సంబంధించిన రోడ్డు ఎక్కడ లేని విధంగా విశాలంగా గుంతలు లేకుండా ఉంటాయని చుట్టుపక్కల రాష్ట్రలు కూడా ఈర్ష పడే విధంగా ఉంటాయి మన తెలంగాణ రాష్ట్ర రోడ్లు అంతటి గొప్ప పేరు గల తెలంగాణ రాష్ట్రంలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న విధంగా మారింది మన సత్తుపల్లి లోని రోడ్ల పరిస్థితి. మన సత్తుపల్లి రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులకు నరకాన్ని చూపిస్తుంది ఈ గుంతల రోడ్డు.

5లో



# రైతులకు మేలైన విత్తనాలు, పురుగుమందుల్నే విక్రయించాలి

సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏ డి ఏ) ఎస్ .విజయ్ చంద్ర

5లో



5లో

# అర్బన్ హెల్త్ సెంటర్‌ని తనిఖీ చేసిన

డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి భాయి



5లో

# (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

# అయ్యా సార్లు జర మమ్మల్ని పట్టించుకోరు

మొదటి పేజీ తరువాయి





ప్రతిరోజూ ఖమ్మం నుంచి అశ్వరావు పేట వెళ్లే మార్గంలో కాకినాడ, రాజమండ్రి విశాఖపట్నం వెళ్లే సింగరేణి లారీలు, రాళ్ల లారీలు కొన్ని వందలాదిమంది వాహనదారులు సత్తుపల్లి రోడ్డు మీదగా వెళుతుంటారు. అలా వందలాది వాహనాలు రోడ్డుపై వెళ్లడం వలన రోడ్డుపై గుంతలు పడి ఆ గుంతలను తప్పించబోయి చాలామంది ప్రమాదం బారినపడుతున్నారు. మరికొందరు ప్రాణాలు సైతం పోగొట్టుకున్నా రు. తరచుగా కిష్టారం వైజెక్షన్ వద్ద ప్రమాదాలు జరిగి చాలామంది ప్రాణాలు కోల్పోయిన సంగతి మనకు తెలిసిందే అదేవిధంగా సత్తుపల్లిలోని రింగ్ సెంటర్లో రోడ్డు గుంతలతో అతలాకుతలంగా మారిపోయింది ఒకవైపు విజయవాడ వెళ్లే మార్గం ఇంకొక వైపు రాజమండ్రి వెళ్లే వైపు మరొకవైపు ఖమ్మం వెళ్లే మార్గం ఈ మూడు దిక్కుల వెళ్లే వాహనాల వల్ల తరచుగా గుంతలు ఏర్పడి టు వీలర్స్ నడిపే సామాన్య మధ్యతరగతి ప్రజలు ఆ రింగ్ సెంటర్ వద్ద వాహనాన్ని నడపాలి అంటే తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు అని ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇదే రింగ్ సెంటర్లో ఎమ్మెల్యే మట్ట రాగమయి ఆధ్వర్యంలో రోడ్డును మరమ్మత్తు చేయించినారు తర్వాత కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా కూడా రోడ్డు పై పడ్డా కుంతలను పూడ్చిన కార్యక్రమాన్ని నిర్వహించారు అవి కొన్ని రోజులకే పరిమితమై మరలా వాటికన్నా ఎక్కువగా గుంతలు ఏర్పడి వాహనదారులు తమ వాహనాలను నడపాలి అంటే నరకాన్ని అనుభవిస్తున్నరు. ప్రతిరోజు ఇటువైపుగా చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇదే మార్గం అనుసరించి వెళుతూ ఉంటారు కానీ ఏ ఒక్కరు కూడా దీని గురించి పట్టించుకోవట్లేదు అని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అయ్యా సార్లు, ఎమ్మెల్యే గారు ఇట్టి సమస్యను దయచేసి త్వరగా పరిష్కరించగలరని ప్రజలు కోరుచున్నారు.

## నేడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)-** మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా సీతారాంపురం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం, అనంతరం తుమ్మలచెరువులో చేప పిల్లల పంపిణీ నిర్వహించి తదుపరి ఆనందాపురం గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డును కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించిన టియుసిఐ ప్రతినిధి బృందం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు తెలంగాణ ప్రగతిశీల టియుసిఐ ప్రతినిధి బృందం మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం ప్రతినిధిబృందంతో కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలతొ కూడినవినతి పత్రం అందజేశారు. అనంతరం ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా టియు సిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, కమిషనర్ కు వివరిస్తూ, మున్సిపల్ కార్మికులకు పెండింగ్, పిఆర్సి , పీఎఫ్, మేడే కానుక పలు సమస్యలు పెండింగ్ ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. పై సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమిషనర్ కి వివరించారు. కమిషనర్ కార్మికుల సమస్యల మీద సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు సిహెచ్ కుమార్, ఇల్లందు బ్రాంచ్ నాయకులు ఉమా, ఎల్లాబాయ్, సిహెచ్ దుర్గ, బోయపోతుల వెంకన్న, దొరపల్లి వీరస్వామి, కూతాడిపద్మ, ఎం రాజు వరలక్ష్మి, నాగమణి, ఉప్పరి కృష్ణ, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, డ్రగ్స్ వడకంపై యువతకుఅవగాహ సదస్సు ర్యాలీ నిర్వహించిన సీఐ అశోక్ రెడ్డి






**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)-** పట్టణ కేంద్రంలో సైబర్ నేరాలు, మారకద్రవ్యాలు వాడకాలపై అశ్వాపురం సిఐ గూడా అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వీటిపై కొత్త చట్టం రూపొందించిందని వీటిని వినియోగిస్తున్న వారికి కఠినమైన శిక్షలు విధిస్తూ ప్రభుత్వం కొత్త చట్టాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ సైట్ని డేటాను ఎటువంటి అనుమతి లేకుండా ఓపెన్ చేసి ఓటీపీ ద్వారా ప్రజలను మోసం చేస్తూ వారి ఖాతాలోని డబ్బును కాజేస్తున్నారని ,అంతేకా కుండా యువత మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, విద్యార్థులు ప్రధానంగా పట్టణ కేంద్రాల్లో ఈ మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు ఓపియం, కోకైన్ , హీరోయిన్, గంజాయి, మార్ఫిన్, డార్వోన్, వివిధ రకాల మత్తు పదార్థాలకి బానిస అవటంవల్ల అనేకమంది అనారోగ్యం చెందడం తోపాటు మానసిక స్థితిని కోల్పోతున్నారన్నారు. ఈ మత్తు పదార్థాలను వాడటం వలన ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు, వారు చిత్రీకరించుకోవడం ప్రతి విషయాన్ని వారు ఆ సమయంలో భూతద్దంలో చూడడం, ప్రతి చిన్న సమస్యకు బావోద్వేషాలకు గురి కావడం జరుగుతుందని వారన్నారు. వీటిపై ప్రతి విద్యార్థి పరిసరాలలో ఉన్నటువంటి వారిని చైతన్యవంతులుగా చేయటానికి తమ వంతు సహకరించాలని తెలియజేశారు.

## మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)-** మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి లో లైన్స్ క్లబ్ వారు ఏర్పాటుచేసిన మిడ్ డే మీల్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి విద్యార్థులకు భోజనాలు వడ్డించి మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భోజన సదుపాయాలు కల్పించాలని ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకున్నటువంటి లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భోజన కార్యక్రమం ఎగ్జామ్స్ అయిపోయే వరకు కొనసాగుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యార్థుల కొరకు అత్యధిక నిధులు విద్యా విధానాల కొరకు క్యాబినెట్లో నిధులు కేటాయించారని మన ఊరు మనబడి పథకంలో గవర్నమెంట్ పాఠశాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగినదన్నారు. యుపిఎస్ లో గాని హైస్కూల్లో గాని ప్రాథమిక పాఠశాలలో గాని గురుకులంలో గాని మంచినీరు టాయిలెట్స్ కరెంటు, రూమ్స్, బెడ్స్, మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని మన ముఖ్యమంత్రి నిధులు కేటాయించారని ప్రైవేటు విద్యా విధానాలకు తీసుపోకుండా దీటుగా ప్రభుత్వ విద్యను అందించాలని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులు ఉన్నత విద్యను పొంది దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలోలైన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ప్రకాష్ ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తరుణ్ కుటుంబానికి రూ 20లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

### మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** కరెంట్ షాక్ తగిలి ప్రమాదంలో చనిపోయిన జూలూరుపాడు మండలం చింతల్ తండా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ తరుణ్ కుటుంబానికి రూ 20లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తౌడిశెట్టి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మల్టీపర్పస్ వర్కర్లకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చెప్పటం మూలంగా కరెంటు స్తంభానికి బల్బును అమర్చే సమయంలో చెట్టుకొమ్మను నరుకుతూ కరెంట్ షాక్ తగలడంతో ప్రమాదవశాత్తు తరుణ్ చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్ కి చెల్లిస్తున్న రూ10 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు, రూ 20లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామపంచా యతీ కార్మికుల పట్ల మొండివైఖరితో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేయకుండా నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడు బానోత్ తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లేనియెడల భద్రాది జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రమాదానికి కారుకులైన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## భద్రాద్రి జిల్లా పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలుస్తుంది





### జాతీయ పర్యాటక రంగం సభ్యురాలు కల్పన రమేష్

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని జాతీయ పర్యాటక రంగం సభ్యురాలు కల్పన రమేష్ స్పష్టం చేశారు. బుధవారం చంద్రుగొండ మండలం బెండలపాడు లోని కనిగిరి గుట్టల్లో పర్యటించి కాకతీయుల రాతి కట్టడాలను తిలకించారు. అనంతరం గ్రామంలో గిరిజనుల వెదురు ఉత్పత్తులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్పన రమేష్ మాట్లాడుతూ జిల్లాలో భద్రాచలంతో పాటు బెండలపాడు లోని కనిగిరి గుట్టలు సైతం ఎంతో అందంగా ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. గిరిజనులు తయారు చేస్తున్న వెదురు ఉత్పత్తులు మార్కెటింగ్ కల్పిస్తే ఎంతో ముందుకు వెళ్ళవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఆర్ఐ అక్బర్ బాబా, ఏపీవో సంతోష్, పరంపర ఫౌండేషన్ బాధ్యులు ప్రమోద్ రెడ్డి, రెయిన్ వాటర్ ఫౌండేషన్ బాధ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం 14, నవంబర్ 2024

# సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) మాజీ అజ్ఞాత దలకమాండర్, దేవలగూడెం గ్రామ కమిటీ సభ్యులు ఈసం పాపారావు అలియాస్ కోటన్న మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ ఎం–ఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా నాయకులు కొమరం సీతారాములు, ఆదివాసి ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ ) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ తో బుధవారం మృతి చెందిన ఈసం పాపారావు అలియాస్ కోటన్నకు తన సొంత గ్రామం దేవలగూడెంలో పార్టీ శ్రేణులు ఎర్ర గుడ్డ కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళంలో కోటన్న దాదాపు 10 సంవత్సరాల పాటు పనిచేసి దళసభ్యుని స్థాయి నుండి దళ కమాండర్ వరకు పని చేసిన కోటన్న అనేక ప్రజా సమస్యలపై ప్రజలకు నాయకత్వం వహించి ఉద్యమాలు నడిపాడని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పరిస్థితులలో ప్రజలకు నాయకత్వం వహించే వ్యక్తులు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా కోటన్న మృతికి భార్య, కొడుకు కూతుర్లకు, బంధుమిత్రులకు సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి అరేం నరేష్, జిల్లా నాయకులు యాకన్న,పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం మంగన్న, పెండేకట్ల పెంటన్న, పూనెం పొట్టయ్య, పాయం ఎల్లన్న, బుక్య వెంకన్న, బానోతులాలు, ఎస్కే అగ్గర్, మోకాళ్ళ ప్రసాద్, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి గాదెయ్య, పూనెం మల్లేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** పట్టణ పరిధిలోని విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం, పుర ప్రముఖులు కొదుమూరి.శ్రీనివాసరావు ,శ్రీనివాసరావు,రాము,కేతేపల్లి కిషోర్, దార శ్రీను, బొడ్ల.మహేష్,నాగా జయరాం, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల.వెంకట్ యాదవ్,సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచ సీతారామపట్నం వాసికి డాక్టరేట్ ప్రధానం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** స్థానిక సీతారాంపట్నానికి చెందిన స్వర్గీయ వాసిరెడ్డి శేషయ్య మనవడు దమ్మాలపాటి రాం కుమార్ వర్మ కి ప్రతిష్టాత్మక నోయిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ ("హోప్ స్టడీ ఆన్ ఎవాల్యుయేషన్ హోప్ పర్సుయిట్ అఫ్ ఫాండ్నెస్ ఎగ్జిమ్బిటెడ్ బై ది క్యారెక్టర్స్ అఫ్ విక్రమ్ సేథ్ ") లో పి హెచ్ డి పొందారు. రాం కుమార్ వర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ బి నెగటివ్ (98 సార్లు) రక్తదానం చెయడంలో ముందుడే వారు. స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసారు. ప్రస్తుతం ఖమ్మంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పిజిటి ఇంగ్లీష్ ఫ్యాకల్టీ గా చేస్తున్నారు. రక్తదానం మాత్రమే కాకుండా 2023 సంవత్సరానికి గాను బెస్ట్ లాంగ్వేజ్ టీచర్ గా, బెస్ట్ ఐడీఎల్ టీచర్ గా అవార్డులు పొందడమే కాకుండా, ఇప్పటి వరకు 7 పుస్తకాలు రాయడంతో పాటు పిల్లలని ఆంగ్లంలో రాణించే విధంగా తీర్చిదిద్దడంలో గురువుగా తనవంతు కృషి చేస్తున్నారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** మండలకేంద్రంలో పలు కుటుంబాలను స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పరామర్శించారు. పీవీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇందుప్రియ కుటుంబాన్ని, సుందరయ్య నగర్ లో అనారోగ్యంతో మరణించిన సందుపట్ల నారాయణరెడ్డి మృతదేహానికి నివాళు లర్పించారు. అనంతరం విట్టల్ నగర్ లో అనారోగ్యంతో మరణించిన అంగన్వాడి టీచర్ దేశపోయిన మల్లేశ్వరి దశదినకర్మలకు హాజరై వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్, శివ సైదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి చేసింది బీఆర్ఎస్ గుండాలే

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –** వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి వెనుక బీ ఆర్ ఎస్ అరాచక శక్తుల కుట్రేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం అన్నారు. బుధవారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా సాక్షిగా చేసిన వ్యాఖ్యలు వారి దిగజారిన రాజకీయాలకు అద్దం పడుతుందన్నారు. రాజకీయాలలో హుందాగా మాట్లాడాలని ఆ హుందా తనం మీలో లోపించిందని .. చిల్లర మాటలు మా విధానం కాదని, చెల్లని రూపాయి మాటలు మాట్లాడి, ప్రజల్లో ఇంకా చులకన కావోద్దని హితవు పలికారు. నాడు ఎన్నికల సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రేగా కాంతారావు ఈ జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవనివ్వనని ప్రగల్భాలు పలికి.. మీ సీటు నే 35 వేల మెజారిటీ తో చిత్తు చిత్తుగా ఓడిపోయింది మర్చిపోవొద్దు అన్నారు. పది రోజుల్లో మంత్రిని అయ్యి వస్తా అన్నావు.. పత్తా లేకుండా పోయావు.. పదివేల మెజారిటీతో గెలవబోతున్నాము. కార్యకర్తలు సంబరాలకు సిద్ధం కండి అని అన్నావు... అదీ అడ్రస్ లేకుండా పోయింది. ఇప్పుడు భద్రాచలం లో ఉప ఎన్నిక కు సిద్ధం అవుతున్నారు. అధికారం కోసం అర్రులు చాచటం మీకే చెల్లిందన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని.. గౌరవప్రద రాజకీయాలు చేయాలని సూచించారు. వికారాబాద్ లో బీఆర్ఎస్ ప్రేరేపించిన, వారి అనుచరుల ముసుగులో ఉన్న గూండాలను తక్షణమే అరెస్టు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, బండారు సాంబశివరావు, స్వాతంత్ర రెడ్డి, పాయం అప్పారావు, పాడి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేకు అందరు సహకరించండి

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటివద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని అన్నారు. విద్యావంతులు కూడ కొంతమంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు పై గుంతలు లేకుండా పూడ్చండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ సంయుక్త తనిఖీ ద్వారా సూచించిన వాహన ప్రమాద స్థలాలకు వెంటనే తగిన ఎస్టిమేట్స్ తయారు పంపించాలన్నారు. జిల్లాలో అన్ని రహదారులపై ఉన్న గుంతలను ఈ నెలాఖరిలోగా పూర్తి చేయాలని అన్ని ఇంజనీరింగ్ శాఖలను ఆదేశించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతను గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని డీఈఓ కు సూచించారు. సింగరేణి ఏరియా లో వాయు కాలుష్యం, దుమ్ము వల్ల పడుతున్న ఇబ్బందిని తొలిగించాలని సింగరేణి ఐటిసి సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చర్యలు తీసుకునే విధంగా పక్కా ప్రణాళిక రూపొందించాలని మైన్స్ ఏడిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఆర్టీవో సదానందం, ఈఈలు వేంకటేశ్వరావు, లాల్ సింగ్, శ్రీనివాస రావు, తానజీ, నేషనల్ హైవేస్ నుంచి శైలజ, అన్ని మున్సిపల్ కమిషనర్లు, డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, డీఈవో వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.



# దాసుతాండాలో నాటు సారా పట్టుకున్న పోలీసులు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని దాసు తండా గ్రామంలో పోలీసులు ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారాయిని బుధవారం పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం దాసుతాండాకు చెందిన బానోత్ రామ అనే వ్యక్తి ఇంట్లో సుమారు 4 లీటర్ల నాటుసారా లభ్యం కావడంతో స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వీరభద్రం ఎన్నిక పట్ల హర్షం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడిగా దుర్గారావు వీరభద్రం ను ఎన్నుకోవడం పట్ల టేకులపల్లి మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తాటి రవికుమార్, పాయం శ్రీను, గొగ్గల అశోక్, మోకాళ్ళ సునీల్, బిజ్జా కిరణ్, బిజ్జా శ్రీకాంత్, జోగా వంశీ, జోగ భరత్, వట్టం నాగేందర్, శెట్టిపల్లి శివలు ఉన్నారు.

# కన్యకాపరమేశ్వరి సన్నిధిలో కార్తీక అన్నసమారాధన



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం కార్తీక అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని దేవాలయంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అలంకరణలు చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో భక్తులకు కార్తీక అన్న సమారాధన కార్యక్రమాన్ని జరిపారు. పలువురు అదిక సంఖ్యలో ఈ అన్నసమారాధనలో పాల్గొన్నారు. దేవస్థాన కమిటి నిర్వాహకులు అన్నసమారాధణకు తగు ఏర్పాట్లు చేశారు.

# జెన్కో ఓ అండ్ ఎం వర్కర్లను డిప్లమో ఇంజనీర్లుగా గుర్తించాలి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** విద్యుతు సౌదానందు ఏఐటీయూసీ (హెచ్ –64) యూనియన్ గా,సీఎండీ, డైరెక్టర్ హెచ్ ఆర్ ని మర్యాద పూర్వకముగా కలిసి లాంగ్ స్టాండింగ్ పెండింగ్ లో ఉన్న ఈపిఎఫ్ టు జిపిఎఫ్, ఐఎంఈ వారికీ సబ్ ఇంజనీర్ కన్వర్షన్ గురించి మెమోరాండం అందజేసారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి కోర్ట్ ఆర్డర్ ను పరిశీలించి సమస్యను పరిష్కారించేల చూస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జాన్ వేస్లీ, రాజేష్, శంకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు ధైర్యమే సాహసంగా ముందు సాగాలి

### అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంగవాత్ వెంకన్న



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ మండలలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని మరియు ఏ జి హెచ్ ఎస్ ఉల్వానూరులో అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంగవాత్ వెంకన్న హాజరై విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించారు. జీవితంలో భయమున్నప్పుడు ఏది సాధించలేమని లక్ష్యసాధనకు ధైర్యమే సాహసంగా ముందు సాగాలన్నారు.పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాసుతండా, గోల్యాతండాల్లో నాటు సారా స్థావరాలపై దాడులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని దాసుతాండా, గోల్యాతండా గ్రామాల్లో బుధవారం పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడులు నిర్వహించారు. దాసుతండాలో ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారాయిని పట్టుకున్నారు. దాసుతాండాకు చెందిన బానోత్ రామ అనే వ్యక్తి ఇంట్లో సుమారు 4 లీటర్ల నాటుసారా లభ్యం కావడంతో స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గోలియా తండాలో మూడ్ సుందర్ ఇంటి వెనక పత్తి చేలో నాటు సారా తయారీ కోసం సిద్ధం చేసిన సుమారు 15 లీటర్ల వాష్ ని టేకులపల్లి పోలీస్, ఎక్సయిజ్ శాఖ వారితో కలిసి పట్టుకోవడం జరిగిందని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

# ఆయిల్ ఫామ్ చరిత్రలో మహా అద్భుతం..

### 19.42 ఓఈఆర్ శాతం ఆయిల్ దిగుబడి..

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.. కృషి.. అధికారుల సహకారం.. మాజీ జడ్పీటీసీ పైడి..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్ చరిత్రలో 19.42 ఓఈఆర్ శాతం ఆయిల్ దిగుబడి పెరిగి పామాయిల్ రైతుల కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లువిరిసాయని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ పంట వేయడానికి రైతులను అన్ని విధాల ప్రోత్సహించి బీటల బారిన భూములను పామాయిల్ పంట సాగు చేసే విధంగా రైతులకు సహాయ సహకారాలు అందించి రైతు బాంధవుడుగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ , చేనేత, శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషిని పామల్ రైతులు కొనియాడుతున్నారని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే పామాయిల్ రైతుల శ్రేయస్సు కోసం పంట దిగుబడుల మెళుకువల కోసం ఇటీవల మలేషియాలో నాలుగు రోజులు పర్యటించి పామాయిల్ రైతుల పంటలలో నూతన విధానాన్ని సేకరించి రైతుల ఎదుగుదలకోసం తపిస్తున్న మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తో పాటు ఆయిల్ ఫేడ్ అధికారుల సహకారం మరువలేనిదన్నారు. ఈ దిశలోనే రైతుల పక్షాన నిలబడి పామాయిల్ రైతులను ఏకతాటి పై నడిపిస్తున్న పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్ కు పామాయిల్ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కు శుభా కాంక్షలు తెలియజేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా రమేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా నియమకమై ప్రమాణ స్వీకారం చేసిన కల్వ సుజాత గుప్తాని హైదరాబాదులో వారి చాంబర్ అరణ్య భవన్ ఆరో ఫ్లోర్ లో వారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ కలిసి శుభా కాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా రమేష్ ఆర్యవైశ్యులకు అండగా ఉండాలని, ఆర్యవైశ్యుల్లోని పేదలకు ఆర్థిక సహాయం, విద్య,వైద్యం, విషయంలో సహాయం చెయ్యాలని, సంక్షేమ పథకాలు అందజేసే విధంగా పనిచేయాలని, జిల్లాకు అధికంగా నిధులు అందించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేకంగా కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ కొదుమూరు దయాకర్ రావు , వేం శెట్టి వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# వైద్యులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

### క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రులకు అనుమతులు ఉండాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ పై ఐ.యం.ఎ సభ్యులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమావేశం




**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య (మేజర్ న్యూస్) –** వైద్య వృత్తి ఎంతో సవాలుతో కూడుకున్న పని అని రోగాల బారిన పడి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడమే వైద్యుల ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పై జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో రోగుల హక్కులు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ల, సిబ్బంది అర్హతను ఆసుపత్రికి వచ్చే రోగులకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రులలో పనిచేసే వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టెందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించేందుకు దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు తరలించి చికిత్స అందేందుకు జియో ట్యాగింగ్ చేయాలని, ప్రమాదకరంగా ఉన్న ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో, రక్త పరీక్ష కేంద్రాల్లో పరీక్షల ధరల పట్టికను ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐ.ఎం.ఎ అధ్యక్షులు అరికల భాస్కర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతులు లేని ఆసుపత్రులను, క్లినిక్ లాబ్లను సీజ్ చేసి, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ సభ్యులు డాక్టర్ మధువరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, ఉమా మహేశ్వరీ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద శివ ఫ్లెక్సీ ప్రింటింగ్ మిషన్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రిబ్బన్ కత్తిరించి స్విచ్ ఆన్ చేసి ప్రింటర్ ను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జూలూరుపాడు, చంద్రుగొండ,ఏన్కూర్ పరిసర ప్రాంత ప్రజలుకు జూలూరుపాడు మండల హెడ్ క్వార్టర్ లో శివ ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రోప్రైటర్ అఖిల్ నూతనంగా ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండానే ఫ్లెక్సీలు ప్రింటింగ్ చేయించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు పగడాల అఖిల్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సిపిఐ సీనియర్ నాయకులు యల్లంకి మధు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, కొండా వెంకటేశ్వర్లు, కొండ వీరయ్య,తాళ్లూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మేలైన విత్తనాలు, పురుగుమందుల్నే విక్రయించాలి

**– సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏ డి ఏ) ఎస్ . విజయ్ చంద్ర**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





అనుమతి లేని పురుగుమందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ )ఎస్. విజయ్ చంద్ర పేర్కొన్నారు. బుధవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ... రైతులకు మేలైన విత్తనాలు పురుగుమందుల్ని విక్రయించాలని లేనిచొ వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డీలర్ పురుగు మందులు, విత్తనాలు రైతులకు విక్రయించే క్రమంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అలాగే సంబంధిత కంపెనీలకు చెందిన అనుమతి పత్రాలను తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని లేనియెడల లైసెన్సును రద్దు చేయబడుతుందని సదరు డీలర్లకు సూచన చేశారు. ఎరువులను విక్రయించే సమయంలో ఈ పాస్, పి ఓ ఎస్ మిషన్ ద్వారా ఆధార్ కార్డు నమోదు చేసి ఎరువులను విక్రయించాలని, బయో మందులు విక్రయిస్తే తప్పనిసరిగా కోర్టు అనుమతితో ఉన్న జి టు ఫామ్ పత్రాలు కలిగి ఉండాలని కోరారు. షాప్ లైసెన్సులు డిస్ప్లేలో ఉంచాలని బిల్ బుక్ లను ఎప్పటికప్పుడు సొంత తనిఖీ చేసుకోవాలన్నారు. పురుగుమందు విక్రయదారులు పీసీ సర్టిఫికెట్ను ఎప్పటి కప్పుడు వెరిఫై చేసుకోవాలని ఆ సర్టిఫికెట్ను లైసెన్స్ తో పాటు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. వచ్చే యాసంగిలో రైతులకు విత్తనాలను విక్రయించే డీలర్లు మంచి కంపెనీల నుండి విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అందించాలని సోర్ సర్టిఫికెట్ పొంది ఉండాలని విజ్ఞప్తి చేశారు

**8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే సీసీఐ వద్దకు తీసుకురండి....**

సోమవారం మధిర మండలంలోని దెందుకూరు గ్రామంలో ఉన్న కనకదుర్గ కాటన్ జిన్నింగ్ మిల్లుని సందర్శించిన ఏ డి ఏ ఎస్ విజయ్ చంద్ర 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే రైతులు సీసీఐ వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవోలు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గాలి రాంబాబు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఖమ్మం కు చెందిన గాలి రాంబాబు నియమించబడ్డారు. బుధ వారం ఉదయం హైదరాబా దులోని గాంధీభవన్ లో ఉన్న సంస్థ కార్యాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి గాలి రాంబాబుని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు..ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ సూచించిన సుస్థిర లక్ష్యాలు అయిన విద్య వైద్యం పర్యావరణం పై గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతపరచాలని తెలియజేశారు.. ఈ సందర్భంగా రాంబాబు నియామక ఉత్తరాన స్వీకరిస్తూ తన నియమాకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.. సంస్థ కార్యక్రమాలు ముందుకు తీసుకురావడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరుగు మధు, ఎడ్ల సురేందర్ యాదవ్ ,గూడూరు మదన్మోహన్, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు

## అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం లోని మామిళ్ళగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ కళావతి భాయి బుధవారం తనిఖీ చేశారు . హెల్త్ సెంటర్ లో ఆరోగ్య సేవల ను, ఫార్మసీ, ల్యాబ్ , వాక్సిన్ లను పరిశీలించి, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించరాదనీ అలాగే రోగులను ఆప్యాయత తో చూసి సరైన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బం దిని ఆదేశించారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, అసంక్రమణ వ్యాధులు నియంత్రించే కార్యక్రమం, చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాల సేవలు ప్రజలకు అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు HMISలో అప్ డేట్ చేయాలని సూచి ంచారు. తదనంతరం ఎదులాపురం హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇమ్యూనైజషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు, వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ చూసారు. అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న డైట్ ను పరిశీలించి, పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వారికీ అందిస్తున్న డైట్, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి స్థానిక ANM సహకారం తీసుకొని సేవలు అందించే క్రమంలో సహకారన్ని అందించాలని చెప్పారు.

## పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి ఆడంబరాలు వద్దు మంత్రి తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకి కీలక విజ్ఞప్తి చేశారు.ఈనెల 15వ తారీఖున తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబర కార్యక్ర మాలను నిర్వహించవద్దని తెలిపారు తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకు . ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం కేక్ కటింగ్ లాంటి నిర్వహించవద్దని . 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో తెలుగు ప్రజలు తనపై చూపిం చిన అబి.మా నంతో జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని భవిష్యత్తులో కూడా మీ ప్రేమ అభిమానాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లాలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీరామచంద్రుడి దయతో ప్రజలందరూసంతోషంగాఉండాలనిమంత్రితుమ్మల అభిప్రాయపడ్డారు.

## (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తల్లాడ మండల పరిధిలోని స్టాప్లెరిచ్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ మిల్లులో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మద్దతు ధర పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తే స్థానిక పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. మరిన్ని సీసీఐ కేంద్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు.

## శ్రీ వేద స్కూల్ లో పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి వేద స్కూల్ నందు పేరెంట్స్,టీచర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు యొక్క చదువు, వారి యొక్క జీవనశైలి సమాజం పట్ల భవిష్యత్తులో వారు నడుచుకోవాల్సిన విధివిధానాల గురించి ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యి వాళ్ళ పిల్లలు యొక్క భవిష్యత్తు పట్ల ప్రణాళిక విధానాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా లయన్ బాధ్యులు చలమల నరసింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తల్లాడ వెంకటేశ్వరరావు పాల్గొని భవిష్యత్తులో పిల్లలకు క్రమశిక్షణ చదువు ప్రాముఖ్యతను వివరించారు.

## ఖమ్మంలో విద్యుత్ శాఖ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమావేశం

**–జిల్లా వ్యాప్తంగా హాజరైన ఇంజనీర్లు ఉద్యోగులు కార్మికులు ఆర్టిజన్ అన్ మేన్ లు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విద్యుత్ శాఖలో రూలు ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని, ఉద్యోగుల సంఖ్య పెంచాలని, కాళీ పోస్టులు భర్తీ చేయాలని , ఉద్యోగుల పనిచేసే ప్రదేశాల్లో రక్షణ పరికరాలు మరియు రక్షణ కల్పించాలని , హాజరైన కంపెనీ అధ్యక్ష ఆనంద , కుమారస్వామి , రాష్ట్ర నాయకులు కిరణ్ చక్రవర్తి లు కోరారు. ఈ సమావేశం అధ్యక్షులు కుక్కల రామారావు అధ్యక్షతన జరిగినది. దీనిలో పాల్గొన్న కార్యదర్శి రామకృష్ణ ప్రగతి నివేదికను ప్రవేశ పెట్టినారు. దశలవారీగా కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించుట జరిగిందని అన్నారు. అనేకమందికి ట్రాన్స్ఫర్ లో గాని ఇతర అంశాలలో గాని అండగా నిలిచి అసోసియేషన్ లో వారికి తోడు గా నిలిచిందని పేర్కొన్నారు. డిపార్ట్మెంట్లో ఇంకా ప్రమోషన్ ఇవ్వాల్సిన వారు ఉన్నారని త్వరగా వారికి ప్రమోషన్లు అందజేయాలని కోరారు .

# 16న రాజ్యతండా లో సిద్దు గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడి పూజ..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

ఈనెల 16న(సర్దార్)సిద్దు గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమలై సాంప్రదాయ పద్ధతిలో శనివారం మహా పడి పూజాకార్యక్రమం నిర్వహించనున్నారు.మండలం లోని రాజ్యతండా గ్రామానికి చెందిన సిద్దు సూపర్ మార్కెట్ ప్రోప్రైటర్,చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మూడ్.సిద్దు గురుస్వామి గత 18 ఏళ్లుగా హరి హర సుతుడు ఆ అయ్యప్ప స్వామి పై నమ్మకంతో ఆస్వామి ఆశీస్సులతో మాలధారణ ధరించి 17 సంవత్సరాలు మాలధారణ పూర్తి చేసి ఈ ఏడాది 18 సంవత్సరాలు సందర్భంలో గ్రామ భక్తమహాశ్రేణులు,మండల,జిల్లా భక్త మహాశ్రేణులు (కేరళ) శబరి మలై సాంప్రదాయ పద్ధతిలో జరిగే ఈకార్యక్రమానికి అంద రూ హాజరు అశ్వామిని చూసి తరించాలనీ,శబరిమలై వెళ్ళిలేనివారు ఈ మహా పడి పూజను చూసి ధన్యులు కావాలని,ఆ అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాలు మూడ్.సిద్దు గురుస్వామి ఆయన సతీమణి మూడ్.వసంత లు కోరుచున్నారు.రాజ్యతండా గ్రామంలోనీ దేవుణ్ణి మాన్యం స్థలంలో ఆ హరి హర సుతుని అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమానికి అన్నీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.ఈ యొక్క పడి పూజ కార్యక్రమాన్ని కేరళలోని శబరి మలై గురు స్వాములు దేవ్.నారాయణన్ పొట్టి,బాలకృష్ణన్ పొట్టే,నారాయణన్ పొట్టి వారి చేత మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, హైద్రాబాద్ బజన బృందం సంగీత దర్శకులుగా తాండ్ర. సుధాకర్, బాలకృష్ణ వారి వ్యవహరించనున్నారు.సిద్దు గురు స్వామి నిర్వహించే పూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా మంత్రి వర్యులు,అతిరథ మహాంధులు,వైరా ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ తోపాటు ఇతర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. శనివా రం సాయంత్రం 5.30ని,, ల నుండి అంగరంగ వైభోవ ంగా నిర్వహించే ఈ మహాపడి పూజ కార్యక్రమానికి వేదపం డితులు,అర్చకులు విరాట్ శర్మ ,రాంప్రసాద్ గురు స్వామి తో పాటు ఖమ్మం జిల్లా నలుమూల నుండి గురు స్వాములు,మాలధారణ పొందిన అయ్యప్పలు సుమారు10వేల మంది పాల్గొంటున్నారని,వారితో పాటు సివిల్ భక్తులు కూడా పాల్గొనాలని అదేవునీ ఆసీసులు పొంది తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని సిద్దుగురుస్వామికుటుంబసమేతంగా కోరుతున్నారు.





# కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కలుపు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన జినుగు నాగయ్య బుధవారం మధ్యహన్న సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన:- వైరా ఏసీపీ

వైరాటౌన్(సూర్యన్యూస్)



స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వైరా ఏసీపీ అబ్దుల్ రెహ మాన్, సిఐ సాగర్‌లు సందర్శించారు. ధాన్యం కొనుగోలు పై మార్కెట్ సెక్రటరీ, సిబ్బందితో మాట్లాడారు.మార్కెట్‌లో ఏలాంటి సమస్యలు తలెత్తిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రతి రోజు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని సూచించారు.

# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

**-ఎంఈఓ రాజేశ్వరరావు, -విశ్వశాంతిలో "బాల దినోత్సవ్".**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



క్రమశిక్షణ ,సమ యపాలన పాటిస్తూ వినయ విధేయతలతో విద్యనభ్యసించడం ద్వారా ఉన్నత స్థితికి చేరవచ్చని సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వర రావు విద్యార్థులకు సూచించారు. విశ్వశాంతి విద్యాలయంలో బుధవారం "బాల దినోత్సవ్" జరిగింది. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా టాలెంట్ టెస్ట్, వేమన పద్యాలు, కూచిపూడి నృత్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా రాజేశ్వరరావు బహుమతులు అందజేశారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూరేపటి పౌరులైన నేటి బాలల పనితీరుతోనే దేశ భవిత ఆధారపడి ఉందన్నారు.తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులను గౌరవిస్తూజ్ఞాన సముపార్జన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టి సారించాలని కోరారు. కృషి , పట్టుదల ,క్రమశిక్షణతో కూడిన జీవితం ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలు వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి

**-మండల విద్యాశాఖ అధికారి యన్ .రాజేశ్వరరావు,-(NAS) ఎన్ ఏ ఎస్ కు సంబంధించి అవగాహన కార్యక్రమం**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక జ్యోతి నిలయం పాఠ శాలనందు బుధవారం నాడు మండలంలోని అన్ని యాజ మాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏ ఎస్ కు సంబంధించి రిసోర్స్ పర్సన్స్ ద్వారా అంశాలను అవగాహన గురించి వివరిస్తూ ది.4-12-2024 న 3,6 మరియు 9 వ తరగతి విద్యార్థులకూ జరగబోవు ఎన్ ఏ ఎస్ పరీక్ష కు సంబంధించి విద్యార్థులను మరింత శ్రద్ధ వహించి మంచి ఫలితాలు వచ్చేలా శిక్షణ ఇవ్వగలరని ప్రధానోపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి యన్ .రాజేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమ మునకు ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్ ఎన్ ఏ ఎస్ పరీక్ష ఫలితాల ఆవశ్యకత గురించి తెలియచేసి, జిల్లా ను అగ్రస్థానంలో ఉండేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

# జీతాలు జమ చేయించాలని వినతి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



పెనుబల్లి మండలంలోని గ్రామపం చాయతీల సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పెనుబల్లి మండల ఎంపీడీవో అన్నపూర్ణకి తమ సమస్యలు పరిష్క రించాలని వినతి పత్రం అందజేశారు. గత కొన్ని నెలలుగా తమ జీతాలు రావడం లేదని రెండు మూడు నెలల చెక్కులు ట్రెజరీకి అందించామని ఇప్పటివరకు తమ వేతనాలు జమ కాలేదని జీతాలు జమ చేయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కరోబార్ అండ్ బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన రంగారావు, మండల కార్యదర్శి జంగాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు వేముల ఇజ్రాయిల్, పారిశుద్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఉపరితల గనులను సందర్శించిన సెక్యూరిటీ జి.ఎం.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



మండల పరిధిలోని జలగం వెంగళరావు, కిష్టారం ఉపరితల గనులను సెక్యూరిటీ జి.ఎం చందా లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. దీనిలో భాగంగా జే.వి.యర్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ జి.ఎం కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న ప్రదేశాలను తనిఖీ చేశారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ఆస్తుల పరిరక్షణతో పాటు స్వీయ రక్షణ పాటించాలని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సెక్యూరిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ కనకయ్య, రాంబాబు, సూరా సురేష్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ నక్క శ్రీనివాస్, సాలి సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏసిపి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



కల్లూరు ఏసిపి రఘు బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో సోమ్లా నాయక్ తండా వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏసిపి రఘు పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మ్యాచర్ పరికరం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని తనిఖీ చేసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలులు పారదర్శకంగా జరగాలని రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలు జరగాలని ఆదేశించారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఐకెపి కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తితే పోలీసులకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలియజేశారు.

# సింగరేణి మండల స్పెషల్ ఆఫీసర్‌గా గంగాధర్....

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్13)మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే.నవీన్‌బాబు స్పెషల్ ఆఫీసర్‌గా పని చేశారు. అయన స్థానంలో డీసీవో గంగాధర్ నియమితులైనారు. ఎంపీడీవో సురేందర్, సూపర్నిటెండెంట్ రమేష్‌లు స్పెషల్ ఆఫీసర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సింగరేణి, విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించి తప్ప సరిగా ఓపెన్ చేసి ఉండాలని ఆదేశించారు. కేంద్రాలలతో సిబ్బంది లేకుంటే జిల్లా కలెక్టర్‌కు నివేధిక ఇచ్చి చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్పెషల్ ఆఫీస్ వెంట సోసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు చైతన్య, సొందు, గౌసియా తదితరులు ఉన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి..

**-తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి**
**-అన్ని స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ**
**-గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 27984 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి...

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**
**-ధాన్య కొనుగోలు కేంద్ర ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ధాన్య కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం పాలేరు లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, ధాన్య కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? అడిగి తెలుసుకున్నారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# భాగం ప్రభాకర్ చౌదరి ని పరామర్శించిన జర్నలిస్ట్ బృందం



**కల్లూరు సూర్య న్యూస్ (నవంబర్ 13)**

మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి అనారోగ్యానికి గురై ఖమ్మం తెలంగాణ హాస్పిటల్ లో వైద్యం పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో కల్లూరు తన గృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ యూనియన్ సభ్యులు బుధవారం భాగం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, యూనియన్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజు వేణు, ట్రెజరీ కావేటి రాధాకృష్ణమూర్తి, ఖమ్మంపాటి అప్పారావు, బద్రి పాల్గొన్నారు.

# తలసేమియా నుంచి కోలుకొని పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-సమాజంలో మన వంతు 10 మందికి సహాయం అందించాలి**
**-తలసేమియా చిన్నారులను కలిసిన జిల్లా కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):** పిల్లలు బాగా చదువుకొంటూ, తలసేమియా వ్యాధి నుంచి కోలుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి, సమాజంలో పది మందికి సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్, వైరా రోడ్డులోని రితన్య ఆసుపత్రిలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తలసేమియా పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కుటుంబంలో వచ్చిన బాధ ఇతరులకు రావద్దని గొప్ప ఆలోచన, మంచి మనస్సుతో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసిన ఫౌండర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ప్రయాణంలో అనేక మందికి సహాయం అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలంటే మీడియా సహకారం చాలా అవసరమని అన్నారు. నొప్పిని తట్టుకునే శక్తి ఉన్న వారికే భగవంతుడు ఆ నొప్పి అందిస్తారని, పిల్లలు బాగా చదువుకొని తలసేమియా నుంచి కోలుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అనిత, డా. డి. నారాయణ మూర్తిలను ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో పది మందికి సహాయపడే విధంగా పిల్లలు ఎదగాలని కలెక్టర్ అన్నారు. పిల్లలు పెద్ద కలలు కనాలని వైద్యులు, కలెక్టర్, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు జంక్ ఫుడ్, చాక్లెట్లు వంటివి తినడం తగ్గించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న కలెక్టరేట్ కు వచ్చి తెలియజేయాలని, పరిష్కారానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని , తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ, 2009 లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించామని, ప్రతి నెలా 220 మంది పిల్లలకు అవసరమైన మందులు, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తలసేమియా వ్యాధి ఎలా వస్తుంది అనే అంశంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కళాశాలలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా దాదాపు 7 వేల మందికి పైగా విద్యార్థులకు తలసేమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించామని అన్నారు. మా కుటుంబంలో ఒక చిన్న పిల్లవాడిని తలసేమియా వ్యాధితో కోల్పోయామని, ఇతరులకు ఆ బాధ కలగవద్దనే ఉద్దేశ్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మరో స్వచ్ఛంద సంస్థతో సమన్వయం చేసుకుంటూ 12 మంది పిల్లలకు బోన్ మారో ఆపరేషన్లు చేయించామని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ విజయం సాధించడంలో మీడియా మంచి సహకారం అందించిందని అన్నారు. డా. నారాయణ మూర్తి మాట్లాడుతూ, సంకల్ప స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్న పిల్లలకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 5 ప్రకారం సదరం క్యాంపు ద్వారా సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ రావడం లేదని దీనిని పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న ఫౌండర్ అనిత, పావనిలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. మాధవరావు, సభ్యులు రవి చందర్, పావని, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 14, నవంబర్ 2024

# కార్యదీక్షలో ఓ... లెజండ్





### మొదటి పేజీ తరువాయి

బోసి నవ్వుల బాల్యం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఓ మంచి లక్ష్యంతో ఆమె పిడిగా పర్యవేక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే ఆమె లక్ష్యమైంది.. ప్రభుత్వం నుండి సమకూరిన సంక్షేమ పథకాలు అంగన్‌వాడీ పిల్లల కోసం ప్రవేశపెట్టి ఆరోగ్యలక్ష్మీ భోజన పథకం సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఆ పథకం ద్వారా ఒక పూట సంపూర్ణ భోజనాన్ని అందిస్తూ... ఆటపాటలతో అక్షరజ్ఞానాన్ని పెంపొందించేందుకు సంబంధిత ఉపాధ్యాయులకు ఆమె ఇస్తున్న సూచనలు, సలహాలు ఎన్నో విజయాలను సమకూర్చాయి. అనునిత్యం అంగన్‌వాడీ కేంద్రాలు అందుబాటులో ఉండే విధంగా కేంద్రాలకు వచ్చే పసిపిల్లల బాధ్యతకు భరోసానిస్తూ గర్భిణీలకు, బాలింతలకు ఇవ్వాల్సిన ఫీడింగ్ క్రమం తప్పకుండా అందచేయాలని జిల్లా వ్యాప్తంగా నిత్య పరిశీలకురాలిగా ఆమె పయనం ఆ శాఖకే వన్నె తెచ్చాయి.

### ఆమె అనుభవమే.... అగ్రశిఖరాలకు చేర్చింది....



తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల పనిచేసిన అనుభవం ద్వారా ఎందరి నుంచో అవార్డులు.. ప్రశంసలు అందుకున్నారు. 1989 స్త్రీ, శిశు సంక్షేమశాఖలో ఉద్యోగం సాధించి మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, బూర్గంపహాడ్, ఇల్లందు, ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా పెద్ద సార్ల నోట వెంటి శభాష్ లెనినా... అనిపించుకుంటున్నరంటే ఆమెలో ఉన్న అనుభవం ద్వారా వచ్చిన అంకితభావమే అందుకు నిదర్శనం. ఖమ్మం జిల్లా వాసీగా ఉన్న ఆమె ఉద్యోగ రీత్యా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థిరపడి సింగరేణి పాఠశాల హెచ్ఎంగా పనిచేసిన ఆమె భర్త ప్రభాకర్‌కు చేదోడు వాదోడుగా నిలుస్తూ ఆమె కుటుంబానికి ఆదర్శమైంది. అంగన్‌వాడీ అంటేనే పసిపిల్లల బాట కావాలని సంకల్పంతో సాగుతున్న ఆమె పయనం జాతీయస్థాయిలో ఎన్నో పురస్కారాలకు ఎంపిక కావడం అతిశయోక్తి కాదు....

### ప్రాజెక్ట్ అధికారిగా లెనినా..కు జాతీయ ప్రశంస పత్రం

బూర్గంపహాడ్‌లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిగా జాతీయస్థాయిలో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. తల్లిపాల వారోత్సవాలను జాతీయస్థాయిలో విజయవంతం చేయడంలో ఎంతో కీలకంగా వ్యవహరించిన ఆమెకు ఢిల్లీకి చెందిన బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బిపిఎస్ఐ) సంస్థ ద్వారా ప్రశంస పత్రాన్ని 2014 లో అందుకున్నారు. 2010, 2012, 2014, 2015 ఖమ్మం జిల్లాలో ఉత్తమ సిడిపిఓగా ఎంపికైన స్వర్ణలత లెనినా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. 2011 వ సంవత్సరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా లెనినా అవార్డు అందుకున్నారు. ఆదర్శంగా నిలుస్తున్న అంగన్‌వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా స్వర్ణలత లెనినా... అందిస్తున్న సేవలకు ఉన్నతాధికారుల నుండి ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.









# మహిళా దారుణ హత్య







### హత్య చేసి మృతదేహాన్ని పొలంలో పాతిపెట్టిన వీరభద్రం

### స్వాతి హత్యకు సహకరించిన వీరభద్రం తల్లి

### వివాహేతర సంభందం,ఆర్థిక లావాదేవీలే కారణం

### ఆలస్యంగా బయటకు పొక్కిన ఘటన

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -మండల పరిధిలోని మాచిన్నపేట తండాలో తోట స్వాతి అనే మహిళను అదే గ్రామానికి చెందిన బానోత్ వీరభద్రం దారుణంగా హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని తన పొలం(పత్తి చేను)లో పాతిపెట్టాడు. విషయం గ్రామస్తుల నోట బయటకు పొక్కడంతో మాచిన్నపేట పంచాయతీ సెక్రటరీ జ్యోతి జూలూరుపాడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు నిందితుడు వీరభద్రం ను అదుపులోకి తీసుకున్నారు. కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ బుధవారం హత్య జరిగిన ప్రాంతాన్ని, వీరభద్రం ఇంటిని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని పాతిపెట్టిన స్థలాన్ని సందర్శించి,గ్రామస్తుల నుంచి సమాచారం సేకరించారు.హత్యకు గురైన స్వాతి విషయంలో విస్తూపోయే నిజాలు బయటకు వినిపిస్తున్నాయి. స్వాతిని హత్య చేసిన భానోత్ వీరభద్రంకు స్వాతి తో గత కొంతకాలంగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని, వీరభద్రంకు అంతకు ముందే నందిని అనే మహిళతో వివాహం జరిగిందని,వారికి ఒక బాబు ఉన్నాడని సమాచారం. వీరభద్రం, స్వాతి ల మధ్య డబ్బుల విషయంలో గొడవలు జరిగాయాని, మహిళను గత 9వ తేది హత్య చేసి, మృతదేహాన్ని తన పొలంలో పూడ్చిపెట్టాడని అబ్దుల్ రెహమాన్ తెలిపారు. గ్రామస్తుల ద్వారా విషయం బయటకు పొక్కడంతో నిందితుడు వీరభద్రాన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. జూలూరుపాడు తహశీల్దారు స్వాతి బిందు సమక్షంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మృతదేహాన్ని బయటకి తీయించి శవ పంచనామా నిర్వహించారు.పంచాయితీ సెక్రటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని, నిందితుడు వీరభద్రం,అతని తల్లి పోలీసుల అదుపులో ఉన్నారని, కేసు విచారణలో ఉందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాణా ప్రతాప్, క్లూస్ టీం, జూలూరుపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మండల ప్రజావసరాలు తీర్చటం పరిశ్రమల సామాజిక బాధ్యత

### ప్రజామరుగుదొడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి నవంబర్13) మండలంలోని ప్రజల అవసరాలను తీర్చడం కోసం ప్రభావిత ప్రాంతాల ప్రజావసరాలను తీర్చటం పరిశ్రమల సామాజిక బాధ్యత అని దానిని విస్మరించవద్దని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో మాధారం డోలమైట్ మైన్స్ సీఎస్ఆర్ నిధుల రూ.6.75 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో జీ.సురేందర్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ మాట్లాడుతూ మైన్స్ నష్టాలలో ఉందని ప్రభావిత ప్రాంతాల సమస్యలు వదిలివేయవద్దన్నారు. రేగులగూడెం, రామకృష్ణాపురం, కారేపల్లిలో త్రాగునీటి సమస్య ఉందని ఆగ్రామాలలో ఆర్వో ప్లాంట్ నిర్మించాలని డోలమైట్ అధికారులను కోరారు. కారేపల్లి %-% మాధారం రోడ్ డబల్ రోడ్ కానుందని దానికి రూ.4 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కారేపల్లి%-% రొట్టమాకురేవు%-%మాధారం రోడ్ మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరగా దానికి సానుకూలంగా స్పందించారు.

### ఆటో డ్రైవర్లకు సన్మానం

కారేపల్లి బస్టాండ్ ప్రాంతం అక్రమణలకు గురకాగా దానిని ఆటో డ్రైవర్లు పోరాటంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. స్థలం కోసం పోరాడి ఆప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి అవకాశం కల్పించి అటోడ్రైవర్ల నాగవెల్లి ప్రభాకర్, ఎండీ.ఖలిలూల్లాఖాన్, నాగయ్య, తొగరు శ్రీను, బందల పెంటయ్యలకు శాలువలు కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో మైన్స్ అధికారులు జయరాజు, బీఎన్.రాజు, చిట్టిరాజు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్, సురేందర్‌మనియార్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, ఎండీ.యాకూబ్‌అలీ, గుగులోత్ భీముడు, బండారి మోహన్‌రావు, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు, మేదరి రాజా, బానోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.






# భజన మందిర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తులసీ దామోదర కళ్యాణ మహోత్సవం

### లక్ష దీపాల కార్యక్రమంలో వేలాదిగా పాల్గొన్న మహిళలు





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** -పాల్వంచలోని ప్రముఖ దేవాలయం భజన మందిరం కమిటీ ఆధ్వర్యంలో తులసీ దామోదర కళ్యాణ ఉత్సవం ఆలయ ప్రాంగణంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిం చ్చారు. వేలాదిమంది మహిళా భక్తులు తులసి మొక్కతో ఆలయ ప్రాంగణంలో పాల్గొని లక్ష దీపాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారిని రజనీకుమారి పురోహితులు ప్రవచనాలను అందించారు.

# విద్యార్థిని అదృశ్యం

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**- ఒక విద్యార్థిని అదృశ్యమైన సంఘటన బుధవారం బూర్గంపాడు మండలంలో జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గ్రామానికి చెందిన విద్యార్థిని సారపాకలో ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. ఉదయం పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని రాత్రి గడిచినా తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా సమాచారం దొరకకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఎస్సై రాజేష్ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించిన వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని రాజారావుపేట కు చెందిన పోన్నెబోయిన నరసింహారావు పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. కుటుంబ సభ్యులు బుధవారం ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, టిపిసిసి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, మాజీ ఉపసర్పంచ్ బుస్క కోటేశ్వరరావు, కాసిబోయిన రామారావు, డొప్ప సత్యనారాయణ,నూతి రామకృష్ణ, చౌడం రామకృష్ణ నాయుడు, నూతి నరసింహారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో చీపురుగూడెం పాఠశాల విద్యార్థులు ప్రతిభ



### రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎంపిక.

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని చీపురుగూడెం ఆశ్రమ బాలుర పాఠశాల విద్యార్థులు ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలలో జాతీయస్థాయి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీపురుగూడెం పాఠశాలలో జరిగిన ఆటలలో పదోవ తరగతి చదువుతున్న గొప్ప విష్ణువర్ధన్ అండర్ 17 వాలీబాల్ జాతీయ స్థాయికి ఉత్తరప్రదేశ్ లోని బరేలె జరిగే ఆటలకు ఎంపికయ్యారన్నారు. ఈ క్రమంలోనే గోగ్గెల సాయిరాం అండర్ 17 కబడ్డీ కి, మధ్యప్రదేశ్ భూపాల్‌లో, కొండ్రు రాజు అండర్ 14 వాలీబాల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ విభాగం, బిట్ట అఖిల్ అండర్ 14 కోకోలో రాష్ట్రస్థాయి నాగర్ కర్నూల్ కు, తాటి శ్రీరామ్ అండర్ 14 కబడ్డీ విభాగంలో రాష్ట్రస్థాయి భువనగిరి జిల్లా మాదాపూర్ కు, ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల జిల్లా అధికారి గోపాలరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



**ఆళ్ళపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**- పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పరిధిలోగల అనంతోగు, గోపాలమిత్ర కేంద్రం పరిధిలో గల రాయపాడు గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్నినిర్వహించారు. ఈ పశువైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు ప్రారంభించారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వివేక్ పాల్గొని పశు వులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసి మేకలు గొర్రెలకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్ గోపాలమిత్రలు యూనిస్ పాషా, నారాయణ సుధాకర్, నాగేశ్వరరావు,సుజాత, సిబ్బంది, గణేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వరుణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా లో పర్యటించిన డైరెక్టర్(పిపి)



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**- సింగరేణి కాలరీస్ కంపెనీ డైరెక్టర్(ప్రాజెక్ట్, ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఇల్లందు ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. సందర్భంగా ఆయన జనరల్ మేనేజర్ కార్యాలయంలో నూతన ప్రాజెక్ట్ పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నూతన జేకే ఉపరితల గనికి సంభందించి మొదటి దశ అనుమతులు వచ్చాయని, తదుపరి అనుమతులకోరకు చేయవలసిన పనుల వివరాలపై సంభందిత అధికారులకు దిశ నిర్దేశం చేశారు. నూతన ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించాలని తెలియజేస్తూ తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం వారిని గుర్తింపు సంఘం ఎ.ఐ.టి.యు.సి అధ్యకుడు వాసి రెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్య లపై వారితో చర్చించగా దానికి వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జియం జాన్ ఆనంద్, ఓయస్డి వి.కృష్ణయ్య, యస్ ఓ టూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం(పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ అధికారి శివకుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న సెక్యూరిటీ గార్డ్

### ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ 3 రోజుల పాపకి ఆనారోగ్యం ..

### రూ 43వేలు ఆర్థిక సహాయం





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**- సింగరేణి కొత్తగూడెం ఏరియా కొత్తగా నియమితమైన జిఎం సెక్యూరిటీ గా చందా లక్ష్మీనారాయణ బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జిఎం సాలెం రాజు ఘనంగా స్వాగతం పలుకుతూ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ వాళ్ళ 3 రోజుల పాపకి అనారోగ్య రీత్యా బాగోలేదు. ఆర్థికంగా వారికి సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న సింగరేణి ఎస్, పి సి గాడ్స్, ప్రైవేట్ గాడ్స్, సింగరేణి బాయ్స్ హానోక్ రాజు వల్ల చిన్ననాటి క్లాస్మేట్స్ , ఎస్టేట్ డిపార్ట్మెంట్ ఎజిఎం ఎఫ్, ఎ వారి సహకారంతో రూ 43 వేలు ఏరియా జిఎం జిఎం సెక్యూరిటీ, ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి పర్సనల్ డిపార్ట్మెంట్ కేశవరావు , సివిల్ ఏజీఎం రామకృష్ణ జిఎం ఆఫీస్ ఆల్ హెచ్వోడీస్ ఎస్, పిసి డిపార్ట్మెంట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, జూనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి ,సీనియర్ గాడ్స్ ఆర్కే త్రిపాటి, ఆర్ హానోక్ రాజ్ , సీతారాం, జనార్ధన్ వాసిరెడ్డి సురేష్ , ప్రైవేట్ సూపర్వైజర్లె సుంకరి శ్రీనివాస్, నూకరాజు, ఈశ్వర్ గాడ్స్ మురళి, విజయరాజు, వీరి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం - ఐ.ఎన్.టి.యు.సి







## మౌలిక సదుపాయాలు కల్పించాలి

### త్యాగరాజన్ , రజాక్

### పలు సమస్యలపై యాజమాన్యానికి వినతిపత్రం అందజేత

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్యాగరాజన్, రజాక్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33 % ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5,వేలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మాట్లాడారు. ముఖ్యంగా ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని,సైలో బంకర్లో లిఫ్ట్ , క్యాంటీన్ ఆధునికరణ, డస్ట్ అలవెన్స్ , స్పెషల్ ఇన్సెంటివ్ , ఓపెన్ స్టేజి ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన్నే పోరాడుతుందని తెలియజేశారు. అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు, రిషి కుమార్ , పిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ , నవీన్ , లక్ష్మీ ప్రసాద్, కాలే మధు, అశోక్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి,రమేష్, చంద్రశేఖర్, ఆడపు రవి, రవీందర్, కోరి మోహన్లాల్, జాను, సందీప్, నాగయ్య, ఎర్రబల్లి ఈశ్వర్, బొంతు శ్రీనివాస్, షరీన్, దామోదర్, చంద్రగిరి మోహన్, అశోక్, భవాని శంకర్,చలపతి, లక్ష్మణరావు, కృష్ణ, కళ్యాణ్, శ్రీహరి, ఉపేందర్, చార్లెస్, అశోక్, జనగం శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రకాష్, అర్జున్, కళ్యాణ్, లక్ష్మణ్ సింగ్, శ్రీనివాస్, కుమార్, జగన్నాథ రావు, రవి కిరణ్, కుంపటి రవి,నాగేందర్, నగేష్, ఇతర ముఖ్య నాయకులు, డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# హెడ్ ఆఫీసు ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి ఎస్.వి.రమణ మూర్తి




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)-** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ హెడ్ ఆఫీసు పిట్ కమిటీ సభ్యులను జి.ఏం. (పర్సనల్) ఐఆర్ పి ఏం, కవిత నాయుడుకు పరిచయం చేసినట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమణ మూర్తి మాట్లాడుతూ హెడ్ ఆఫీసు ఉద్యోగస్తుల సమస్యలపై స్పందిస్తూ వాటి పరిస్కారం కోసం వర్కర్స్ యూనియన్ పిట్ కమిటీ సభ్యులు ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ విషయంలో యాజమాన్యం స్పందించి ఉద్యోగస్తుల సమస్యలను పరిస్కరించుటకు సహకరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణ మూర్తి జి.ఏం. (పర్సనల్) ను కోరారు. ఈ పరిచయ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె. రాజకుమార్, యూనియన్ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, హెడ్ ఆఫీసు పిట్ కార్యదర్శి శ్యామ్ కిరణ్, రామకృష్ణ, రంజిత్, సౌమ్య, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వాడకం నిషేధం పై అవగాహనా, ర్యాలీ






**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** దమ్మపేట పోలీసు వారి ఆధ్వర్యంలో దమ్మపేట గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులతో మాదకద్రవ్యాల వాడకం నిషేధంపై అశ్వరావుపేట సిఐ ఆధ్వర్యంలో అవగాహనా, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్రాజ్ ఆదేశాల మేరకు, పాల్వంచ డిఎస్పి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజలు, యువత డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి తోడ్పడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, బాలస్వామి, కానిస్టేబుళ్లు నాగముత్యం, రాజులు, నరసింహారావు ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని నాచారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జీసీసీ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి తరుగు తేమశాతం తదితర విషయాలలో జాగ్రత్తలు పాటించి కొనుగోలు జరపాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ 2320లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ 2300లు, అలాగే సన్నరకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు రూ 500లు అదనంగా బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని రైతులు గమనించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు , వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, తహసిల్దార్ నరేష్, జిసిసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాపకొల్లులో ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో హెల్త్ క్యాంప్ సబ్ సెంటర్ కార్యాలయంలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు వైఆర్ జికేర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్,క్షయ,సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సూపర్వైజర్ కే కావేరి మాట్లాడుతూ హెచ్ఐవి అనేది నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందని, అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా,కలుషితమైన రక్తమార్పిడి ద్వారా, కలుషితమైన సూదులు, ఇంజక్షన్లు, హెచ్ఐవి సూకిన తల్లి నుండి జన్మించిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని ప్రజలకు వివరించారు. 18 సంవత్సరాలు నిండినవారు ప్రత్యేకంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బి ప్రణతి, ఆశ నీలిమ, బి అచ్చమ్మ , గ్రామ కార్యదర్శి తూరుమల్ల అశోక్ రెడ్డి, వర్కర్స్ వేముల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు పోరాట ఫలితంగా దిగివచ్చిన అధికారులు



**ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వద్ద ఆరు గంటల పాటు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**తరుణ్ కుటుంబానికి రూ 18 లక్షలు, భార్య కు ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఒప్పందం.**

**తక్షణ సహాయం రూ 50వేలు ఇప్పించిన సీఐటీయూ నాయకులు**

**ఎంపీఓ, ఎస్సై, పంచాయతీ సెక్రెటరీల వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీతో ధర్నా విరమణ.**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** జూలూరుపాడు మండలంలో చింతల తండ గ్రామపంచాయతీలో నిన్న జరిగిన విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన గ్రామపంచాయతీ కార్మికుడు (మల్టీపర్పస్ వర్కర్) బానోత్ వరుణ్ మరణించడం జరిగింది. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచారు. వీధి దీపాలు కోసం మరమ్మతులు చేస్తున్న సమయంలో స్తంభం పైనుండి విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన బాణోత్ తరుణ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్స్గ్రేషియా, ఇన్సూరెన్స్, తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని రూ 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ కరెంట్ షాక్ తో మరణించిన వరుణ్ కుటుంబానికి తక్షణమే రూ 20 లక్షలు ప్రభుత్వం సంబంధిత అధికారులు ఇవ్వాలని, భార్యకు ఉద్యోగం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మరణించిన కార్మికుడు కుటుంబానికి 24 గంటలు గడిచినప్పటికీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అధికారులు స్పందించి, ఆసుపత్రి కి వచ్చి హామీలు వ్రాత పూర్వకంగా ఇచ్చే వరకు ధర్నా ను విరమించేది లేదని మార్చురీ వద్దే బైఠాయించారు. న్యాయం జరిగే వరకూ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని, తరుణ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ధర్నా నిర్వహిస్తమని ఆయన తెలిపారు. ఉదయం నుండి ఆరు గంటల పాటు ధర్నా కార్యక్రమం కొనసాగింది. వెంటనే అధికారులు వచ్చి చర్చలు జరిపి వారిని కుటుంబాన్ని తక్షణ సహాయం చేయాలని ప్రభుత్వం నుండి రావాల్సిన ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ నాయకులు నినాదాలు చేశారు. ఈ ధర్నాలో గ్రామ ప్రజలు కూడా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకి సంఘీభావం తెలుపుతూ ధర్నాను కొనసాగించడం వల్ల ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధర్నా తో దిగివచ్చిన జూలూరుపాడు మండల అధికారులు ఎంపీఓ, గ్రామ కార్యదర్శిలు, సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిఐటియు నాయకుల మధ్య గ్రామ పెద్దల సహకారంతో చర్చలు జరిపి మరణించిన తరుణ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఇన్సూరెన్స్ రూ 10 లక్షలు, విద్యుత్ శాఖ నుండి రూ 5 లక్షలు, అధికారుల నుండి రూ 3 లక్షలు, ఇందిరమ్మ ఇల్లు, భార్యకు ఉద్యోగం ఇస్తామని వ్రాత పూర్వకంగా అధికారులు హామీతో సిఐటియు నాయకులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డి వీరన్న, భూక్యా రమేష్, లిక్కీ బాలరాజు, యాస నరేష్, ఈర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేట్, ఏరియా ఉద్యోగులకు హాకీ , క్యారమ్స్ పోటీలు

**ప్రారంభించిన సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి వర్క్ పీపుల్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో హాకీ ,క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ పిఓ, స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ లెవెల్ లోనే కాకుండా కోల్ ఇండియా లెవెల్ కూడా పతకాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి,



ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబర రావు, సిఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ ఏ.హరిప్రసాద్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ–ఆర్డినటర్ ఏ.వి.రమేష్, హాకీ మరియు క్యారమ్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# తరుణ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక చేయూత

**రూ 10 వేలు అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** విద్యుత్ ప్రమాదంలొ మరణించిన బానోత్ తరుణ్ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక చేయూతనందించారు. చింతల తండా గ్రామానికి చెందిన బానోత్ తరుణ్ పంచాయతీలో మల్టీపర్పస్ గా పనిచేస్తు మంగళవారం ప్రమాదవశాత్తు మరణించాడు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ నివాసానికి వెళ్లి తరుణ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. తరుణ్ కుటుంబ సభ్యులను ఓదార్చి,సానుభూతి తెలియచేసారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచనల మేరకు తక్షణ సహాయం రూ 10వేలు ఆర్థిక సహాయాన్ని అందచేసారు. తరుణ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు



ఇస్తామని,అన్ని విధాలుగా ఆదుకుంటామని మంగీలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నీషియన్ పోస్టుల భర్తీకి జాబ్ మేళా



**హైదరాబాద్, సూర్య (మేజర్ న్యూస్)–** ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో బొండాడ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 19 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్టు అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామన్నారు. కంపెనీలో 50 టెక్నిషియన్ పోస్టులను జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్టు వెల్లడించారు. ఐటీఐ, డిప్లొమా, బీ.టెక్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ చేసిన 18 నుండి 50 ఏళ్ల వయస్సు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు హెచ్ఆర్ రాహుల్ ను 93987 22629 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు. విద్యార్హతలకు, సంబంధిత ధ్రువ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

# కలెక్టర్‌పై దాడి కేసు

**ఐజీ సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, సూర్య (మేజర్ న్యూస్)–** దాడికి సంబంధించి ఐజీ సత్యనారాయణ సంచలన విషయాలు వెల్లడించారు. కేసులో ఏ– 1 గా పట్నం నరేందర్ రెడ్డి ఉన్నారని తెలిపారు. ఈ ఘటనలో నరేందర్ రెడ్డి పాత్రే కీలకం అని అన్నారు. నరేందర్ రెడ్డిని జ్యుడీషియల్ కస్టడీ కి ఇవ్వాలంటూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని పేర్కొన్నారు. రేపు కస్టడీపై కోర్టులో వాదనలు కొనసాగుతాయని తెలిపారు. దాడి చేసిన 42 మందిలో 19 మందికి అసలు భూమి లేదని గుర్తించామని అన్నారు. కలెక్టర్‌పై దాడి చేసిన వారిలో లగచర్ల గ్రామస్తులు లేరని.. బయట వారే పక్కా ప్లాన్ ప్రకారం కలెక్టర్‌పై దాడి చేశారని ఐజీ సత్యనారాయణ వెల్లడించారు.

# హెూంమంత్రితో గవర్నర్ భేటీ

**కేటీఆర్ అరెస్ట్ పై కీలక నిర్ణయం?**



**హైదరాబాద్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఢిల్లీకి వెళ్లడం తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. మరో 4 రోజుల పాటు ఆయన ఢిల్లీలోనే ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో గవర్నర్ భేటీ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో కేటీఆర్ విచారణకు తెలంగాణ ఏసీబీ గవర్నర్ ను అనుమతి కోరింది. ఇందుకు సంబంధించి అమిత్ షాతో గవర్నర్ చర్చించనున్నట్లు ప్రచారం సాగుతోంది.

సూర్య www.suryaa.com



# నేటితో ముగియనున్న జోనల్ గేమ్స్

## -ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు.

## -విశిష్ట అతిథిగా వైరా శాసనసభ్యులు బాలావత్ రాందాస్ నాయక్

వైరాసూర్యమేజర్ న్యూస్:ు-

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం వైరాలో గత మూడు రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న సంక్షేమ గురుకులాల జోనల్ స్పోర్ట్స్ మీట్ నేటితో గురువారం ముగియనున్నది. మూడవరోజు పోటాపోటీగా జరిగిన పలు గేమ్స్ మరియు స్పోర్ట్స్ ఈవెంట్స్ లో పలువురు విద్యార్థులు గెలుపును అందుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత తెలిపారు. లాంగ్ జంప్, హై జంప్, 400 రిలే రన్నింగ్, క్యారమ్స్, చదరంగం తదితర క్రీడాంశాలలో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు తలపడి ఫైనల్స్ కు చేరుకున్నట్లు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి వెల్లడించారు. సాయంత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో వైరా తహసీల్దార్ కె.వి శ్రీనివాసరావు చేతుల మీదుగా మూడవరోజు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైరా కళాశాల విద్యార్థిని నాగసుష్మ ఇంటర్మీడియట్ బైపిసి,ద్వితీయ సంవత్సరం నృత్యం అలరించింది. స్పందించిన తహసీల్దార్ నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్స్ చాలా జ్యోతి పివి పద్మావతి ఎం పద్మావతి, లిల్లీ, మైథిలి, గంటేల సుజాత, ఐనాల సైదులు తదితరులు పాల్గొన్నారు. 3వరోజు విజేతలవివరాలు అండర్ 14 విభాగంలోడిస్కస్ త్రో పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా పి. కీర్తి (నేలకొండపల్లి)పి. సుప్రియ (ఇల్లందు) ఆర్ ప్రశాంతి (పాల్వంచ)హై జంప్ పోటీల్లోప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా జి. శ్రీ హర్షిని( ఇల్లందు) బి వైష్ణవి (ఇల్లందు) రేష్మ (వైరా)400 మీటర్స్ పరుగు పందెంప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా ఎస్. భార్గవి (వైరా) జి. మంజని (కల్లూరు), మహాలక్ష్మి (ఇల్లందు) 600 మీటర్ల పరుగు పందెంప్రథమ, ద్వితీయ స్థానాలు వరుసగా టి. రెసోనా (వైరా) పి. స్రవంతి (కల్లూరు) జి మంజుని (కల్లూరు)టెన్నికాయిట్ పోటీల్లో ప్రథమ స్థానం దానవాయిగూడెం ద్వితీయ స్థానం వైరాచదరంగ పోటీలోప్రథమ ద్వితీయ బహుమతులు వరుసగా జి హర్షిత( అడవి మల్లెల) ఎన్ షణ్ముఖ (ఎర్రు పాలెం) జె. శ్రీకళ (నేలకొండపల్లి)క్యారమ్స్ డబుల్స్ ల్లోప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి. దైవన్య- విద్య శ్రీ (నేలకొండపల్లి), ఆర్. స్వర్ణ - మనస్వి శ్రీ జోష్ణ (కూసుమంచి) జి. వెన్నెల - బి ఉదయశ్రీ (టేకులపల్లి)ఓవరాల్ ఇన్చార్జ్ కె శ్రీదేవి ఆధ్వర్యంలో ఈరోజు అండర్ 14 17 19 విభాగాల్లో ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. ఈరోజు జరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో బోస్, శ్రీలత రంగారావు రామ్మోహన్ టి సాయి కిరణ్ సంజీవరెడ్డి రాజేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.





# వెంటనే జన్నారం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:

జన్నారం- ఆరికాయలపాడు గ్రామాల మధ్యలో ఉన్న నల్లవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆరికాయలపాడు మాజీ ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూడలేక సొంత ఖర్చులతో JCB సహాయంతో ఈరోజు వాగు వద్ద దెబ్బతిన్న రోడ్ను రిపేర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చాలాసార్లు రోడ్లు రిపేర్ ను సొంత ఖర్చులతో చేపించడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నిసార్లు రిపేరు చేసిన వర్షం వస్తే మరల మట్టి కొట్టకపోవడం ప్రయాణికులు ఇబ్బంది పడటం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల నాలుగైదు మండ లాలకు చెందిన ప్రజలు రైతులు, విద్యార్థులు, వ్యాపారులు వాగు వద్ద బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనిప్రభుత్వం వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాని కోరారు. ఏన్కూర్, తల్లాడ, కొనిజర్ల, రఘునాథపాలెం మండలాలకు నిత్యం ప్రయాణించే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మాటలతో సరిపెట్టడం తప్ప బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదని వర్షాకాలం వస్తే ప్రయాణికులు గద్దలగూడెం నుండి అంజనాపురం మీదుగా ఏన్కూర్ రావాల్సి ఉంటుందని, లేదా ఆరికాయలపాడు నుండి లచ్చగూడెం మీదుగా ఏన్కూర్ రావాల్సి వస్తుందని దీనివలన కిలోమీటర్లు దూరం పెరిగిపోతుందని, ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే నాలుగు మండలాల ప్రజలు తక్కువ సమయంలో గమ్యం చేరుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. జన్నారం, అంజనాపురం, గ్రామాలకు చెందిన చాలా మంది రైతులకు ఆరికాయలపాడు గ్రామంలో వ్యవసాయ భూములు ఉన్నాయని వ్యవసాయం కోసం ప్రతి రోజు పొలాల దగ్గరకు వెళ్లడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేకుంటే ఎలక్షన్ బహిష్కరిస్తామని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అప్పుడు అధికారులు వచ్చి ఆరికాయలపాడు గ్రామ ప్రజలతో మాట్లాడి త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపడు తామని హామీ ఇవ్వడం జరిగిందని. హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న అధికారులు, కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేకుంటే వచ్చే పంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను బహిష్కరిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





## రాజేశ్వరపురంలో కోలాహాలం గా ఎద్దుల పోటీలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని రాజేశ్వరపురం లో ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు బుధవారం కోలాహాలంగా జరిగాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మంచి స్పందన లభించింది.రెండో రోజు నాగులు పళ్ల విభాగంలో నిర్వహించిన పోటీలలో గుంటూరు జిల్లా, మాచారం కు చెందిన అత్తులూరి లక్ష్మి తిరుపతమ్మ జత ప్రథమ స్థానం సాధించింది.తోట రావులపాలెం కు చెందిన భాను నాయుడు ద్వితీయ స్థానం,ప్రకాషం జిల్లా, రాచర్ల కు చెందిన లింగాసాయినాడు తృతీయ స్థానం, పల్నాడు కు చెందిన అంజిరెడ్డి జత నాలుగో స్థానం, సూర్యాపేట జిల్లా లోని మేళ్లచెరువు కు చెందిన కార్తీక్రెడ్డి ఐదో స్థానం .నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం గ్రామానికి చెందిన ఏటుకూరి సీతారామయ్య జత ఆరో స్థానం, కొనిజర్ల మండలంలోని దిద్దుపుడికి చెందిన పుల్లారావు జత ఏడో స్థానం సాధించాయి. వీరికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, ఎర్రబోయిన నరసయ్య, చిట్యాల రమేష్, కడియాల నరేష్,దండా సత్యనారాయణ, ఇస్లావత్ బాలాజీ,దండా వెంకటేశ్వర్లు,ఆర్.నవీన్,కే ఉపేందర్,సుధీర్ పాల్గొన్నారు.



# మధ్యాహ్నం భోజనంలో నాణ్యత రాజీపడొద్దు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యతలో రాజీపడోద్దని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదేశించారు.మండలం లోని బోదులబండ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి బోజనం చేశారు.ఏజెన్సీ నిర్వహకులకు పలు సూచనలు చేశారు.పిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్ధులకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఏజెన్సీ నిర్వహకులు పరిశుభ్రత ప్రదేశంలో వంటలు చేయాలని....పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులు బోజనం చేసే సమయంలో ఇంటి వద్ద తింటున్న ఫీలింగ్ రావాలని సూచించారు.విద్యార్థులు ప్రభుత్వం అందించే -ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బీ.చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహాకవి కాళోజికి టి యు ఎస్ నివాళి



వైరాసూర్యమేజర్ న్యూస్:ు

తెలంగాణ మహాకవి కాళోజి నారాయణ రావు వర్ధంతి సంద ర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో ఉన్న ఇండోర్ స్టేడియం గ్రౌండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే పాషా, గౌరవరపు జగదీష్ మాట్లాడుతూ అమరజీవి కాళోజి తన జీవితాంతం తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడారని కొనియాడారు తెలంగాణ గొడవ తన గొడవగా భావించిన కవి కాళోజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన గొప్ప కవి అని పేర్కొన్నారు. ఒక్క చిరాచుక్క లక్షల మెదడులను కదిలిస్తుందని ఆయన కలం ద్వారా తెలంగాణలోని లక్షలాది మెదడులను కదిలించి ప్రజలను తెలంగాణ ఉద్యమ వైపు ఉరక లెక్కించిన మహాకవి కాళోజి అని కొని ఆడారు ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు యమల గోపాలరావు, పూర్ణకటి రామారావు, ఉపాధ్యక్షులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, ప్రచార కార్యదర్శి షేక్ లాల్ మియా, ఓర్సు శ్రీనివాసరావు, కోశాధికారి నాయకులు నల్లగట్ల బాబు, నాగుల మీరా, ప్రసాదు పాల్గొన్నారు.

# రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి!




**– డాక్టర్ గోపికృష్ణ!**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో కెప్టెన్ బంజర గ్రామంలో గోపాలమిత్ర పశువైద్య శిబిరం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో చూడు కట్టని ,ఎదకురాని మరియు గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స మరియు మందులు పంపిణీ చేయడమైనది, ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్వైసర్ నరసింహా రావు గారు, గోపాలమిత్రలు జాన్, ధర్మ పాలుగొన్నారు.

# శ్రీ వేద స్కూల్ లో పేరెంట్స్, టీచర్స్ సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి వేద స్కూల్ నందు పేరెంట్స్,టీచర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు యొక్క చదువు, వారి యొక్క జీవనశైలి సమాజం పట్ల భవిష్యత్తులో వారు నడుచుకోవాల్సిన విధివిధానాల గురించి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యి వాళ్ళ పిల్లలు యొక్క భవిష్యత్తు పట్ల ప్రణాళిక విధానాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు గా లయన్ బాధ్యులు చలమల నరసింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తల్లాడ వెంకటేశ్వరరావు పాల్గొని భవిష్యత్తులో పిల్లలకు క్రమశిక్షణ చదువు ప్రాముఖ్యతను వివరించారు.

# తెలంగాణ మహాకవి కాళోజికి టి యు ఎస్ నివాళి



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

తెలంగాణ మహాకవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో ఉన్న ఇండోర్ స్టేడియం గ్రౌండ్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే పాషా, గౌరవరపు జగదీష్ మాట్లాడుతూ అమరజీవి కాళోజి తన జీవితాంతం తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడారని కొనియాడారు తెలంగాణ గొడవ తన గొడవగా భావించిన కవి కాళోజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన గొప్ప కవి అని పేర్కొన్నారు. ఒక్క చిరాచుక్క లక్షల మెదడులను కదిలిస్తుందని ఆయన కలం ద్వారా తెలంగాణలోని లక్షలాది మెదడులను కదిలించి ప్రజలను తెలంగాణ ఉద్యమ వైపు ఉరక లెక్కించిన మహాకవి కాళోజి అని కొని ఆడారు ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు యమల గోపాలరావు, పూర్ణకటి రామారావు, ఉపాధ్యక్షులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, ప్రచార కార్యదర్శి షేక్ లాల్ మియా, ఓర్సు శ్రీనివాసరావు, కోశాధికారి నాయకులు నల్లగట్ల బాబు, నాగుల మీరా, ప్రసాదు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఐ.ఎన్.టి.యు.సి

**–జే.వి.ఆర్ సి.హెచ్.పి గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న త్యాగరాజన్ , రజాక్**

**–పలు సమస్యలపై యాజమాన్యానికి వినతిపత్రం.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి జే.వి.ఆర్ సి.హెచ్.పి మైన్ లో ఐఎన్టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని నాయకులు త్యాగరాజన్ , రజాక్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం ఏరియా గెలుపుకు సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యంతో ప్రతి సమస్యపై చర్చిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కార్మికుల పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం , కోల్ బెల్ట్ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో గత ఆర్థిక సంవత్సరం సంబంధించిన లాభాల వాటా 33 % ఇప్పించడం జరిగిందని , అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సుదీర్ఘకాలంగా ఉద్యోగుల పలు సమస్యలు పెండింగ్లో ఉన్నాయని మాట్లాడారు. ముఖ్యంగా ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని , సైలో బంకర్ లో లిఫ్ట్ , క్యాంటీన్ ఆధునికరణ , డస్ట్ అలవెన్స్ , స్పెషల్ ఇన్సెంటివ్ , ఓపెన్ స్టేజి ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ సంస్థ పరిరక్షణ , కార్మికుల సంక్షేమం , కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో , నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన్నే పోరాడుతుందని తెలియజేశారు. అనంతరం జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్ తో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. డి.జి.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , బట్టి విక్రమార్క , తీగల క్రాంతి కుమార్ , సీతారామరాజు, రిషి కుమార్, పిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ , నవీన్, రమేష్ , చంద్రశేఖర్, ఆడపు రవి, రవీందర్, కోరి మోహన్లాల్ , జాను , సందీప్ , నాగయ్య , ఎర్రబల్లి ఈశ్వర్, బొంతు శ్రీనివాస్ , షరీన్ , దామోదర్ , చంద్రగిరి మోహన్ , అశోక్, భవాని శంకర్ , చలపతి , లక్ష్మణరావు , కృష్ణ , కళ్యాణ్ , శ్రీహరి , ఉపేందర్ , చార్లెస్ , అశోక్ , జనగం శ్రీనివాస్ , శ్రీనివాస్ , ప్రకాష్ , అర్జున్ , కళ్యాణ్ , లక్ష్మణ్ సింగ్ , శ్రీనివాస్ , కుమార్ , జగన్నాధ రావు , నాగేందర్ , నగేష్ , ఇతర ముఖ్య నాయకులు , మరియు డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

# నాస్ పరీక్షలను విజయవంతం చేయండి

**–మధిర మండల విద్యాశాఖ అధికారి(ఎం ఈ ఓ) వై. ప్రభాకర్**






**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్) పరీక్షలో మెరుగైన ఫలితాలు సాదించాలని మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ కోరారు. బుధవారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో డిసెంబర్ 4న నిర్వహించనున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్ ) పరీక్షను విజయవంతం చేయాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పోటీ పరీక్షలకు సమాయత్తం చేయాల్సిన బాధ్యత మనందరిది అని పేర్కొంటూ డిసెంబర్ 4న నిర్వహించబోయే నాస్ పరిక్షకు 3వ, 6వ, 9వ తరగతుల విద్యార్థులను వారికి కేటాయించిన సిలబస్ ప్రకారం ప్రత్యేక తర్ఫీదు అందిస్తూ, అవసరమైన సందర్భంలో అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ గతం కంటే మెరుగైన ఫలితాలు తీసుకుని రావాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పరీక్ష ప్రశ్నా పత్రంపై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ఇప్పటివరకు జరిగిన మూడు మోడల్ పరీక్షలలోని ఫలితాల ప్రకారం వారి సామర్థ్యాన్ని అంచనావేసి, ప్రత్యేక శిక్షణ ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. అనంతరం ప్రశ్నపత్రంలోని సమస్యల సరళిపై రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మురళీమోహన్, హరిజనవాడ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయశ్రీ లతోపాటు మధిర మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు నాగేశ్వరరావు, ప్రభాకర్, బాబురావు, జయాకర్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**–'భాగం' ఫౌండేషన్ అభినందనీయం**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో రోరావత్ రమాదేవి, ఎస్సై కడగండ్ల మధుబాబు, భాగం ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్నారై భాగం రాకేష్ లు అన్నారు. బుధవారం బోనకల్ లోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న 54 మంది విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో రమాదేవి, ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్సైలు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ పట్టుదలతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. తరగతి గదులలో ఉపాధ్యాయుల బోధించే విద్యా బోధనను శ్రద్ధతో విని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు సూచించారు. భాగం సేవా ఫౌండేషన్ స్థాపించినప్పటినుండి మండల ంలోని అన్ని గ్రామాలతో పాటు జిల్లాస్థాయిలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ అందరి మన్ననలు పొందుతున్న ఆ సంస్థ నిర్వాహకులు భాగం రాకేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యా ర్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భాగం సేవా ఫౌండేషన్ ద్వారా ప్లేట్స్ ను వితరణగా అంది ంచిన రాకేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ తిరుపతమ్మలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు రవి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి కాళోజీ పోరాటపటిమ స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీ యమైన కవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సేవలను స్మరించుకుంటూ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపారని, తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనిషి కాళోజీ అని, జీవితమంతా ప్రజా సంక్షేమానికే అంకితమయి, నిరంతరం తెలంగాణ సాధన కోసం తపించారన్నారు. ఆయన రచనల ద్వారా మనకు అందించిన సందేశం అనితర సాధ్యమని, ఆయన జీవితమంతా స్ఫూర్తి కలిగించేదన్నారు. కాళోజీ ప్రజల బాధలను అక్షరాల్లో ప్రతిబింబించి సామాజిక స్పృహకు నాంది పలికారని, కాళోజీ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటితరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని నామ నాగేశ్వర రావు తెలిపారు. ఆయన రచనలు సామాన్య జనానికి ఆశ్రయంగా, ఉద్యమకారులకు ధైర్యంగా నిలిచాయన్నారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ దృక్పథం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి అని కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆచారాలు కాళోజీ కలంలో వెలుగొందాయిని, ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన తపన అనిర్వచనీ యమైంది. ఆయన కవిత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తూ, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన



ఘనత కాళోజీదే అని నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు. కాళోజీ రచనలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన సత్యం, ధైర్యం, సమానత్వం పట్ల ప్రేమ ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారని, వరంగల్‌లో కాళోజీ కళాకేంద్రాన్ని నిర్మించినట్లు ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు.

# సివిల్ సర్వీసెస్‌లో కార్తిక్ ఎంపిక

**-అటు తల్లిదండ్రుల స్ఫూర్తి.., ఇటు బాబాయి, అక్క ప్రోత్సాహం**

**-ప్రతిభలో తనకు తానే మేటీ**

**-పట్టుదలలో తనకు తానే సాటి, -మన గిరిజన ఆణిముత్యం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తల్లిదండ్రులు ఉన్నత విద్యావంతులైతే వారే తమ పిల్లలకు స్ఫూర్తి ప్రధాతలుగా నిలిస్తే మరోవైపు బాబాయి.. అక్కల ప్రోత్సాహం లభిస్తే దానికి తోడు తన ప్రతిభ తన పట్టుదలను జోడిస్తే.. జీవితంలో సాధించలేనిదంటూ ఏముంటుంది. ఖమ్మం జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని రఘునాథపాలెం మండల కేంద్రంలో గల సుకిని తండాలో నివసించే యువకుడైన కార్తిక్ తనతోటి యువకులకు స్ఫూర్తినిస్తూ.. దానితో పాటు అందరికి ఆదర్శప్రాయంగా రోల్ మోడల్‌గా ఎదిగాడు. కార్తిక్ తల్లిదండ్రులు మాళోత్ బాషా నాయక్ పార్వతీ కాగా వారికి ఇరువురు సంతానం మొదట మౌనిక ఆ తర్వాత కార్తిక్ ఇరువురు కూడా ఉన్నత విద్యను అభ్యసించిన వారే భాషా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో (వైరా) ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి పార్వతి సైతం వైరా ఎస్టీ కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఇద్దరు కూడా తమ ఉద్యోగ నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ తమ పిల్లల చదువు పట్ల ఎంతో శ్రద్ధ, అంకిత భావంతో ఉన్నత చదువులను చదివించేందుకు స్ఫూర్తినిచ్చారు. చదువు విలువ తెలిసిన తల్లిదండ్రులు కాబట్టి వారు తమ కూతురు, కొడుకును చదివించగా అందులో కార్తిక్ చదువులో చిన్నప్పటి నుంచే మంచి ప్రతిభను ప్రదర్శిస్తూ ముందుకు సాగాడు. ప్రస్తుతం భాషా పార్వతీల కుమార్తె మౌనిక ఇంజినీరింగ్, ఎంటెక్ పూర్తి చేసి వివాహం చేసుకున్నారు. ఆమె భర్త భూక్యా సాయిరాం మణుగురు జెన్కోలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. తన తల్లిదండ్రులతో పాటు తన బాబాయి మాళోత్ రాజా నాయక్ కుమార్తె మాళోత్ ప్రయాంక రఘునాథపాలెం



జెడ్పీటీసీగా వ్యవహరించారు. వీరిద్దరి ప్రోత్సాహం కుడా కార్తిక్ ఉన్నత శిఖరం అధిరోహించడాకి తోడ్పాటునందించింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్‌లో 515వ ర్యాంకును సాధించిన కార్తిక్ ప్రాథమిక విద్య 1 నుంచి 5వ తరగతి వరకు బల్లెపల్లి సమీపంలోని ఎస్ఎఫ్ పాఠశాలలో 6 నుంచి పది వరకు ఖమ్మంలోని న్యూ విజన్ పాఠశాలలో చదువు పూర్తి చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని నారాయణ కళాశాలలో ఇంటర్, 2019లో అస్సాం రాష్ట్రంలోని గౌహతీలో తన ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఇదే సమయంలో 2020లో చెన్నైలోని నైవల్లిలో ఏఈగా చేరి త్వరలోనే డీఈగా కూడా పదోన్నతి సాధించాడు. ఇదిలా ఉండగా తాను 8వ తరగతి చదువుతున్న సమయంలోనే ఎన్టీఎస్సీ, కేవీపీవై వంటి అనేక టాలెంట్ టెస్టుల్లో ప్రతిభను కనబరుస్తూ తల్లిదండ్రులకు భారం కాకుండా తనకు వచ్చిన ఉపకార వేతనాలతో ఉన్నత చదువుకుంటూ ముందుకు సాగిన మెరిట్ స్టూడెంట్ కార్తిక్. ఇంజనీరింగ్ సర్వీస్ ఎగ్జామినేషన్ 2021 (ఐఈఎస్)లో జాతీయ స్థాయిలో 27వ ర్యాంకును సాధించిన కార్తిక్ ఇదే క్రమంలో కార్తిక్‌కు ఎయిర్ పోర్టులో, ఎన్టీపీసీలో, ఎన్‌పీసీఐఎల్ లో, ఎన్‌టీసీ, పీసీసీఎల్‌లో ఎన్‌సీఎల్‌లో వరుసగా ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. అయినప్పటికీ తన లక్ష్య సాధన దిశగా తనకు మొదటగా వచ్చిన ఉద్యోగంలోనే కొనసాగుతూ.. అనేక పోటీ పరీక్షలలలో పాల్గొంటూ వస్తున్న కార్తి క్ ఇటీవల కాలంలో జాతీయ స్థాయి లో నిర్వహించిన పోటీ పరీక్షలలలో 5015 ర్యాంకు సాధించడం విశేషం. మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్వర్యంలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్‌లో పేటెంట్స్ అండ్ డిజైన్స్ ఎగ్జామినర్‌గా ఎంపికయ్యారు. దీనికి స్వయంగా రాష్ట్రపతి నియామక ఉత్తర్వులను జారీ చేస్తారు. ఈ ఏడాది జనవరి 25, ఫిబ్రవరి 05న మెయిన్స్ పేపర్ -1, రెండు పరీక్షలతో పాటు ఆన్లైన్? ఇంటర్వ్యూకు కార్తిక్ హాజరు కాగా ఉత్తర్ణత సాధించారు. ఈ సందర్భంగా కార్తిక్ తన ప్రధాన లక్ష్యం ఐఏఎస్ సాధించడమే అని స్పష్టం చేశారు.

## భాగం ప్రభాకర్ చౌదరిని పరామర్శించిన జర్నలిస్ట్ బృందం

**కల్లూరు సూర్య న్యూస్ (నవంబర్ 13)**



మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి అనారోగ్యానికి గురై ఖమ్మం తెలంగాణ హాస్పిటల్ లో వైద్యం పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో కల్లూరు తన గృహానికి వచ్చిన విషయం తెలుసుకున్న కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ యూనియన్ సభ్యులు బుధవారం భాగం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, యూనియన్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజు వేణు, ట్రెజరీ కావేటి రాధాకృష్ణమూర్తి, ఖమ్మంపాటి అప్పారావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 13) మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ బుధవారం అకస్మికంగా తనిఖి చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, దానికి వాడుతున్న సరుకులు, బియ్యంను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోరంనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు నీరు తాగుతున్నారని వాకబు చేశారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ద్వారా విద్యార్థులు త్రాగనీరు అందిస్తున్నట్లు తెలిపారు. తరగతులకు హాజరైన విద్యార్థులు, మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రేమతో భోజనం అందించాలని మధ్యాహ్న భోజన వర్కర్లకు సూచించారు. ఆయన వెంట హెచ్ఎం కే.శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు, విద్యాశాఖ అధికారులు వీ.మోతీలాల్, బీ.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి వరి ధాన్యం కేంద్రాన్ని పరిశీలించిన

**-సబ్ ఇన్స్పెక్టర్.పి.సతీష్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో వరి ధాన్యం కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడిన సబ్ ఇన్స్పెక్టర్ పి సతీష్.అనంతరం ఎస్సై రైతులుతో మాట్లాడుతూ...మీకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందస్తుగా తెలియజేయండి చెప్పారు.రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకు రావాలని కోరారు. ధాన్యం వర్షానికి కలవకుండా ముందస్తుగా పట్టాలని ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ -2లో నూతనంగా ఏర్పాటు చేసిన ఖాన్ భాయ్ ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



రాజేశ్వర పురం లో కబడ్డీ పోటీలను ప్రారంబించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం నగరం ప్రకాష్ నగర్ లోని మామిడి తోటలో జరిగిన ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వారి వనసమారాధనలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో నెహ్రూ జయంతికి ఆహ్వానం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నారు. ఉదయం 10:15 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలకు ఆహ్వానం పలుకుతూ బుధవారం ఓ ప్రకటన విడుదలైంది. పార్టీ శ్రేణులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సదస్సులో పాల్గొన్న:శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ : పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రైతులతో సమావేశమైన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్మాట్లాడుతూ.వైరా రిజర్వాయర్ ఆయకట్టు క్రింద యున్న రైతులందరికీ రబీ పంట వేసుకోవడానికి రైతు పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తద్వారా మీకు ఒక ప్రతిష్టమైన హామీ ఇస్తున్నాను ఈ రెండు మూడు రోజుల్లో రైతులు వారి యొక్క భూమి సారాన్ని బట్టి పంటలు వేసుకోవాడానికి దానికి కావలసిన నీటి సరఫరాను ఈ రెండు మూడు రోజుల్లోగా ప్రకటన చేస్తానని హామీ ఇస్తున్నాను కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతు సంక్షేమమే పార్టీ ధ్యేయంగా పని చేస్తుందని చెప్పినారు... ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, టిపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, సీపీయం పార్టీ కార్యదర్శి బొంతు రాంబాబు, చింతనిప్పుల మురళి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందడపు మధుసూదన్ రావు, సిపిఐ పార్టీ కార్యదర్శి యామాల గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ నరసింహారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికే రత్నం, పొదిలి హరినాథ్, సూర్యదేవర శ్రీధర్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, రాంపూడి రోశయ్య, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), మట్టూరి కృష్ణారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలు, మట్టూరి నాగేశ్వరరావు, పణితి శ్రీను,మొక్కా గొపాలకృష్ణ, గాలి శ్రీను, కన్నెగంటి నాగేశ్వరరావు, దార్న రాజశేఖర్, మొరంపూడి బాబు, పినపాక మాజీ సర్పంచ్ రాజు, కర్నాటి హనుమంతురావు, ఆది ఆనందరావు, కొల్లి రమేష్, చప్పిడి వెంకటేశ్వరరావు, చింతనిప్పు మాధవరావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, తొటకూర జగ్గయ్య, శీలం సురేందర్ రెడ్డి, వీరశెట్టి సీతారాములు, గొసు రాధా కృష్ణ, శీలం శ్రీనివాస్ రెడ్డి, గుత్తా రామారావు, నర్వనేని బుజ్జి, నర్వనేని గోపాల రావు, నర్వనేని అశోక్, చింతనిప్పు శ్రీను, మల్లు రామకృష్ణ, కొసూరి వెంకట రమణ, బండి వెంకటేశ్వరరావు, అయిలూరి కొటి రెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, తేళ్ళూరి వీరయ్య, ముత్తవరపు కృష్ణ, ధూళిపాళ్ల కిషోర్, నాగన్న బోయిన కృష్ణ, పఠాన్ జాన్, షేక్ సైదా, మిట్టపల్లి సతీష్, నల్లమోతు వెంకటేశ్వరరావు, మంచాల జయరావ్, ఇరిగేషన్ ఈఈ మరియు డిఈ, వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణ శ్రీ, అధికారులు, అఖిలపక్ష పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరైనారు.

# తెలంగాణ క్షేత్రస్థాయిలో సమగ్ర కుటుంబ సర్వే

**-75 ప్రశ్నలతో... తెలంగాణలో ప్రారంభమైన సమగ్ర కులగణన సర్వే**

**-ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలను సేకరిస్తున్న ప్రభుత్వ సిబ్బంది**

**-ఆయా కుటుంబాల ఆర్థిక, సామాజిక వివరాల సేకరణ, -విదేశాలకు వెళ్లిన వారి గురించి కూడా సేకరిస్తున్న అధికారులు**

**-ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్ మోడల్గా మారబోతుంది**

**-సర్వే సమయంలో అధికారులు ఎలాంటి పత్రాలు తీసుకోరాదు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గ్రామాల తొ పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో సమగ్ర కులగణన సర్వే జరుగుతుంది. ప్రభుత్వ సిబ్బంది , గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారు. ఆయా కుటుంబాల ఆర్థిక, సామాజిక వివరాలను సేకరిస్తున్నారు.కుటుంబాల వివరాల సేకరణలో భాగంగా... ఆ కుటుంబానికి ఉన్న ఆస్తులు ఎన్ని? ఆదాయం ఎంత వస్తుంది? ఆ ఇంట్లో ఎంతమంది ఉంటారు? ఆ కుటుంబం నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఉన్నారా? ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు ఉన్నారా? ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వారు ఉన్నారా? ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో సమాచారం సేకరిస్తున్నారు.సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారు. అలాగే కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నెంబర్, వారు చేసే వృత్తి, ఉద్యోగం వివరాలను నమోదు చేస్తున్నారు. కుటుంబంలో విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు ఉంటే... ఉద్యోగం కోసం వెళ్లారా? వ్యాపారం కోసం వెళ్లారా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకుంటున్నారు. కుటుంబం నుంచి ఏ దేశానికి వెళ్లారో తెలుసుకొని... ఒక్కో దేశానికి ప్రభుత్వం ఇచ్చిన కోడ్ను నమోదు చేస్తున్నారు. నవంబర్ 30వ తేదీ లోపు కులగణన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో ఎన్యుమరేటర్కు 150 నుంచి 175 ఇళ్ల బాధ్యతను అప్పగించారు. మొత్తం 56 అంశాలపై 75 ప్రశ్నలు రూపొందించారు. కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్, విద్య, ఆరోగ్యస్థితి, రాజకీయ నేపథ్యం, ప్రభుత్వ పథకాలు అందుకున్న వివరాలు, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ వివరాలు తీసుకోనున్నారు.

# నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ వితరణ

## -లయన్స్ క్లబ్ చేయూత

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం, నవంబర్ 13: ఓ నిరుపేద కుటుంబానికి ఖమ్మం లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ ఉచితంగా అందజేసి ఆ కుటుంబానికి చేయూతనందించింది. కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కుక్క నాగేంద్ర కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. నాగేంద్ర కూలి పనులు చేసుకుంటుండగా, భర్త వినోద్ ఆటో నడుపుతూ కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఆటో కిరాయిలు సరిగా దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు తమ కమిటీతో చర్చించి ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు 7500 రూపాయల విలువ గల కుట్టు మిషన్ ను బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నాగేంద్ర దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి గోవిందరావు, పిడిజిలు లయన్ డాక్టర్ రాఘవ రెడ్డి, లయన్ మురళీధర్ రావు, లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, మల్లికార్జున్, దుర్గాప్రసాద్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.